

వ్యక్తిత్వ వికాసంతోనే దేశ నిర్మాణం.. అదే ఆర్ఎస్ఎస్ మార్గం

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 231 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 02-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఆలయాలకు రూ.10 వేలు, అర్చకులకు రూ.15 వేలు ఇస్తున్నాం



- హిందూ ధర్మానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్న ఆనం
- రాష్ట్రంలోని 5,600 ఆలయాలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని వెల్లడి
- 600 మంది వేద విద్యార్థులకు నెలకు రూ.3 వేల ఉపకార వేతనం ఇస్తామన్న మంత్రి

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం హిందూ ధర్మానికి, సంప్రదాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మిగతా 2లో

## ప్రభుత్వ పనులను ప్రజల్లోకి తీసుకెళ్లండి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నేతలకు సీఎం ఆదేశం

గత ప్రభుత్వం ట్రూ అప్‌తో బాదితే, మేం ట్రూ డౌన్‌తో తగ్గిస్తున్నామన్న చంద్రబాబు

విద్యుత్ ఛార్జీల తగ్గింపు, సమర్థ నిర్వహణపై ప్రజలకు వివరించాలన్న సీఎం

ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని వెల్లడి

సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు ఓన్ చేసుకునేలా చూడాలని సూచన

కూటమి పార్టీలు మరింత బలపడాలని నేతలకు పిలుపు

### చేసిన మంచిని చెప్పండి

### మీ వ్యవహార శైలితో పార్టీకి మంచి పేరు తేవాలి

### మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు సీఎం దిశానిర్దేశం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమర్థ, అసమర్థ పాలన మిగతా 2లో



రాష్ట్ర జనాభాలో 13 శాతం మందికి తమ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో పెన్షన్ల కోసం ఏటా కేవలం రూ.5,500 కోట్లు ఖర్చు చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రూ.33 వేల కోట్లకు పైగా పంపిణీ చేస్తోందని పోల్చి చెప్పారు.

## 'పట్టించుకోని చంద్రబాబు.. అదే జరిగితే రాష్ట్రం ఎడారి కావడం ఖాయం'




- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలు సీఎం చంద్రబాబుకు పట్టవని, ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా నోరు మెదకపోవడమే ఇందుకు నిదర్శమన్నారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌రెడ్డి.
- 'ఆల్మట్టి ఎత్తు పెరిగితే రాష్ట్రం ఎడారి కావడం ఖాయమన్నారు.

తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలు సీఎం చంద్రబాబుకు పట్టవని, ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా నోరు మిగతా 2లో

## ఖతార్ ప్రధానికి సారీ చెప్పిన నెతన్యాహు

దోహాపై ఇటీవల ఇజ్రాయెల్ వైమానిక దాడి

హమాస్ నేతలను మట్టుబెట్టేందుకేనని అప్పట్లో వివరణ



ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఖతార్ ప్రధానికి ఫోన్ చేసి క్షమాపణ చెప్పారు. అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ నుంచే నెతన్యాహు ఈ ఫోన్ కాల్ మిగతా 2లో

## మాల్దోవాలో ఈయూ అనుకూల పార్టీ గెలుపు

ఎన్నికల్లో రష్యా అనుకూల గ్రూపులకు పరాజయం

రష్యా జోక్యం అనుమానాల నేపథ్యంలో ఫలితం వెల్లడి



చిసినా: ఒకప్పటి సోవియెట్ యూనియన్‌లో భాగంగా ఉన్న మాల్దోవాలో జరిగిన ఎన్నికల్లో యూరోపియన్ యూనియన్(ఈయూ) అనుకూల పార్టీ మరోసారి మిగతా 2లో

## ఒప్పుకుంటే శాంతి.. లేదంటే యుద్ధమే

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ముగింపు పలికేందుకు ట్రంప్ ప్రతిపాదన

ఒప్పుకుంటే 72 గంటల్లో బందీల విడుదల, తక్షణ యుద్ధ విరమణ



దాదాపు రెండేళ్లుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ముందడుగు వేశారు. గాజాలో శాంతి స్థాపన కోసం మిగతా 2లో

ఏపీ

## అక్కడ ఏ గద్ద వాలిందో.. ఎన్ని సూట్ కేసులు ఎత్తుకెళ్లిందో అన్నీ బయటపెడుతా'



- ప్రభుత్వం స్పందించకుంటే కోర్టుకు వెళ్తాం
- గండిపేట మండలం నార్సింగి దగ్గర శ్రీ ఆదిత్య వింటేజ్ ప్రాజెక్టు వైపు అందరి దృష్టి పడింది.
- ఇప్పుడది అక్రమమా సక్రమమా ఏదో ఒకటి తేల్చాలనే డిమాండ్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నది.

గండిపేట మండలం నార్సింగి దగ్గర శ్రీ ఆదిత్య వింటేజ్ ప్రాజెక్టు వైపు అందరి దృష్టి పడింది. ఇప్పుడది అక్రమమా సక్రమమా ఏదో ఒకటి తేల్చాలనే డిమాండ్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నది. తాజాగా ఈ అంశంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావుస్పందించారు. మిగతా 2లో

## ఆలమట్టిపై కేటీఆర్‌వి పిచ్చి మాటలు

కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తి లేదు

సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని పరిశీలిస్తున్నాం

సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలు నిర్వహించాలని సీఎం నిర్ణయించారని వెల్లడి

అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచారన్న కర్ణాటక నిర్ణానికి వ్యతిరేకంగా వాదనలు వినిపిస్తామన్న మంత్రి

రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి రెండు కీలక అంశాలపై దృష్టి సారించింది. ఓవైపు ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును న్యాయపరంగా అడ్డుకునేందుకు సిద్ధమవుతూనే, మరోవైపు రాష్ట్ర రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో చర్చలకు ఉపక్రమించింది.

ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు.ఆలమట్టి ప్రాజెక్టుపై మాజీ మంత్రి కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

కేటీఆర్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే పిచ్చి మాటలు మాట్లాడుతూ, అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంచవద్దని ఇప్పటికే సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని గుర్తుచేశారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు ఎత్తు పెరగకుండా అడ్డుకుంటామని, ఇందుకోసం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నామని తెలిపారు.

### ఆలమట్టిపై కేటీఆర్ అబద్ధాలు మాట్లాడుతున్నారు

### ప్రాజెక్టు ఎత్తు పెంపును ఎట్టిపరిస్థితుల్లోనూ అడ్డుకుంటాం

### న్యాయపోరాటం కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తాం



పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నదీ జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రానికి న్యాయం చేకూరిందని ఆయన అన్నారు.మరోవైపు, రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సమస్యపై చర్చించేందుకు తాను ఉదయం ఢిల్లీకి వెళ్తున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి రెండు కీలక అంశాలపై దృష్టి సారించింది. ఓవైపు ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును న్యాయపరంగా అడ్డుకు నేందుకు సిద్ధమవుతూనే, మరోవైపు రాష్ట్ర రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో చర్చలకు ఉపక్రమించింది. ఈ రెండు అంశాలపై మిగతా 2లో

## 20 ఏళ్లు పార్టీ కోసం కష్టపడ్డా.. అవమానాలు ఎదుర్కొన్నా



- పార్టీ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు.
- తెలంగాణ జాగృతిని దేశానికి రోల్ మోడల్‌గా నిలపాలన్నదే సంకల్పమని చెప్పారు.
- సామాజిక తెలంగాణ కోసం జాగృతి పనిచేస్తుందన్నారు. "అవసరం, సందర్భం వచ్చినప్పుడు ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతాం.

పార్టీ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. లండన్‌లోని తెలంగాణ ప్రవాసులతో మిగతా 2లో

## టెర్రరిస్ట్ లాగా నన్ను చూశారు

### ఈ కేసులన్నీ ఒక్క రోజులో పోయేవే: మిథున్ రెడ్డి

తనపై అక్రమ కేసులు పెట్టారన్న మిథున్ రెడ్డి

జగన్ కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కొంటామని వ్యాఖ్య

రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని ధీమా

తనను టెర్రరిస్టులాగా జైల్లో చూశారని... సంచలన వ్యాఖ్యలు చేశారు వైసీపీ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి.



తనను టెర్రరిస్టులాగా జైల్లో చూశారని... సంచలన వ్యాఖ్యలు చేశారు వైసీపీ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి. లిక్కర్ స్కామ్ కేసులో... రెండు రోజుల కిందట జైలు నుంచి వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి విడుదలైన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలోనే ప్రెస్ మీట్ పెట్టి.. సంచలన వ్యాఖ్యలు చేశారు ఎంపీ మిథున్ రెడ్డి. మిగతా 2లో

## ఇప్పుడంతా గంటలు, సెకన్ల యుద్ధాలే




టెక్నాలజీ యుగంలో యుద్ధరీతి మారిపోయింది

కొత్త సవాళ్లు ఎదుర్కొనేందుకు ఐసీజీ సన్నద్ధం కావాలి

ఐసీజీ కమాండర్ల సదస్సులో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

ఆధునిక సాంకేతిక యుగంలో యుద్ధరీతి పూర్తిగా మారిపోయిందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## బడుగుల వంచనలో జగన్ దిట్ట... 'నా ఎస్సీ, నా బీసీ' అంతా బూటకం

### కీలక పదవులన్నీ తన సామాజిక వర్గానికే ఇచ్చుకున్నారు

బడుగు బలహీన వర్గాలను జగన్ ప్రభుత్వం వంచించిందన్న మంత్రి పార్థసారథి

బీసీ నేత చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేయడంలో వైసీపీ అడ్డంకులు

బలహీన వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి

అందుకే ప్రజలు 151 సీట్ల నుంచి 11కి పరిమితం చేశారని వ్యాఖ్య




గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బడుగు, బలహీన వర్గాలను తీవ్రంగా వంచించారని, 'నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ' అంటూనే వారికి తీవ్ర అన్యాయం చేశారని మిగతా 2లో

## ఖతార్ ప్రధానికి సారీ చెప్పిన నెతన్యాహు

చేయడం గమనార్హం. ఖతార్ రాజధాని దోహాపై ఇటీవల ఇజ్రాయెల్ సైన్యం జరిపిన వైమానిక దాడిపట్ల నెతన్యాహు విచారం వ్యక్తం చేసినట్లు వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి.గాజా యుద్ధం, హమాస్ తో కాల్పుల విరమణకు సంబంధించి అమెరికా అధ్యక్షుడితో చర్చించేందుకు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వాషింగ్టన్ వెళ్లారు. సోమవారం వైట్ హౌస్ లో నెతన్యాహుతో ట్రంప్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దోహాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడి విషయాన్ని ట్రంప్ ప్రస్తావించారని, ఓవైపు శాంతి చర్చలు జరుపుతుండగా దాడి ఎలా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారని సమాచారం.ఖతార్ తమకు మంచి మిత్రుడని ట్రంప్ తరచుగా మీడియా ముందు వ్యాఖ్యానించడం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నెతన్యాహుపై ఒత్తిడి తెచ్చి ఖతార్ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రెహ్మాన్ అల్ థానికి ఫోన్ చేయించారని, దోహా దాడికి క్షమాపణ చెప్పించారని వైట్ హౌస్ ఓ ప్రకటనలో తెలిపింది. ఖతార్ కూడా ఈ ఫోన్ కాల్ నిజమేనని నిర్ధారించింది. దోహాపై దాడి పట్ల నెతన్యాహు విచారం వ్యక్తం చేశారని, భవిష్యత్తులో అలాంటి దాడులు పునరావృతం కానివ్వబోమని హామీ ఇచ్చారని ఖతార్ పేర్కొంది.

## మాల్డోవాలో ఈయూ అనుకూల పార్టీ గెలుపు

ఘన విజయం సాధించింది. రష్యా అనుకూల గ్రూపులకు ఈ ఎన్నికల్లో ఓటమి ఎదురైంది. తూర్పు, పశ్చిమ వర్గాలకు మధ్య తీవ్ర పోటీ నెలకొన్న నేపథ్యంలో వెలువడిన ఈ ఫలితాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అన్ని పోలింగ్ స్టేషన్లలో లెక్కింపు పూర్తయ్యాక వెలువడిన ఫలితాల్లో ఈయూకు అనుకూల విధానాలను అనుసరించే అధ్యక్షురాలు మైయా సందూకు చెందిన అధికార యాక్షన్ అండ్ సాలిడారిటీ(పీఏఎస్)కు 50.1 శాతం ఓట్లు వచ్చినట్లు తేలింది.రష్యా అనుకూల పేట్రియాటిక్ ఎలక్టోరల్ బ్లాక్‌కు కేవలం 24.2 శాతమే లభించాయి. రష్యాతో మైత్రిని కోరుకునే మరో గ్రూప్ ఆల్టర్నేటివా మూడవ, పాపులిస్ట్ అవర్ పార్టీ నాలుగో స్థానాల్లో నిలిచాయి.

## ఒప్పుకుంటే శాంతి.. లేదంటే యుద్ధమే

20 సూత్రాలతో కూడిన ఒక సమగ్ర ప్రణాళికను ఆయన అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రతిపాదనను అంగీకరిస్తే శాంతి నెలకొంటుందని, లేదంటే హమాస్‌ను పూర్తిగా తుదముట్టించేందుకు ఇజ్రాయెల్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని ట్రంప్ స్పష్టం చేశారు.వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో సమావేశమైన అనంతరం ట్రంప్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. "మేం ముందుకు తెచ్చిన ప్రణాళికను అంగీకరించాల్సిన సమయం హమాస్‌కు వచ్చింది. వారు కూడా దీనికి సిద్ధంగా ఉన్నారని నేను వింటున్నాను" అని ట్రంప్ తెలిపారు. అయితే, ఒకవేళ హమాస్ ఈ ఒప్పందాన్ని తిరస్కరిస్తే, వారిని నాశనం చేసే పనిని పూర్తి చేయడానికి ఇజ్రాయెల్‌కు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన గట్టిగా హెచ్చరించారు.

## అక్కడ ఏ గద్ద వాలిందో.. ఎన్ని సూట్ కేసులు ఎత్తుకెళ్లిందో అన్నీ బయటపెడుతా'

ఆయన మీడియాతో మాట్లాడారు."రాష్ట్ర ప్రభుత్వం మూసీ జపం చేస్తోంది. ప్రజలు ఒకటి కోరుకుంటే.. ప్రభుత్వం మరొకటి చేస్తోంది. అభివృద్ధి పేరుతో మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదల ఇళ్లు కూలుస్తోంది.నార్సింగిలో అక్రమ నిర్మాణాలు భారీగా పెరిగిపోయాయి. ఆదిత్య వింటేజ్ బంగ్లాను పూర్తిగా మూసీ పరివాహకంలో నిర్మిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆదిత్య వింటేజ్ బంగ్లా నిర్మాణం నిలివేస్తామని చెప్పారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీసుకెళ్లాలి.సర్వీస్ రోడ్డు ఆక్రమించి కట్టే భవనానికి హెచ్‌ఎండీఏ ఎలా అనుమతి ఇచ్చింది. ఇది పూర్తిగా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మిస్తున్నారు.

## 20 ఏళ్లు పార్టీ కోసం కష్టపడ్డా.. అవమానాలు ఎదుర్కొన్నా

కవిత ముఖాముఖి మాట్లాడారు.తెలంగాణ జాగృతిని దేశానికి రోల్ మోడల్‌గా నిలపాలన్నదే సంకల్పమని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం జాగృతి పనిచేస్తుందన్నారు. "అవసరం, సందర్భం వచ్చినప్పుడు ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతాం. ప్రజల జీవితాల్లో మార్పులు తేవడంపై స్పష్టమైన ఆలోచన ఉంది. తప్పనిసరిగా నాకు అవకాశం వస్తుంది. ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల సమయం ఉంది. అప్పటి వరకు ఎలాంటి మార్పులు వస్తాయో చూడాలి. నా వెనక ఏ జాతీయ పార్టీ లేదు.. జాతీయ పార్టీల్లో చేరే ఉద్దేశం కూడా లేదు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పడవ. అభివృద్ధి పథంలో సాగుతున్న తెలంగాణను భ్రష్టు పట్టిస్తోంది. భాజపా డీఎన్‌ఏ నాకు సరిపడదు.20 ఏళ్లు భారత రాష్ట్ర సమితి కోసం కష్టపడ్డాను. కొందరిలో స్వార్థం పురుడుపోసుకుంది. వారివల్ల కోట్లాది మంది బాధపడొద్దన్నదే నా తపన. పార్టీలో చీలికలు రావొద్దని ఎంత ఇబ్బందైనా తట్టుకొని నిలబడ్డాను. పార్టీలో చాలా అవమానాలు ఎదురయ్యాయి. నా ఓటమి మొదలు అసెంబ్లీ ఎన్నికల్లో భారాస ఓటమి వరకు ఎన్నో కుట్రలు జరిగాయి.

## ఆలయాలకు రూ.10 వేలు, అర్చకులకు రూ.15 వేలు ఇస్తున్నాం

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 5,600 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాల కోసం రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని విడుదల చేస్తున్నామని ఆయన ప్రకటించారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడిన మంత్రి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హిందూ ధర్మానికి సంబంధించిన హామీలను వేగంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మరిన్ని వివరాలు వెల్లడిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా 600 మంది వేద విద్యార్థులకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్చకులకు రూ.15 వేలు, దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులకు రూ.25 వేల చొప్పున భృతిని కల్పిస్తున్నామని వివరించారు. దేవాలయ ట్రస్ట్ బోర్డులలో నాయీబ్రాహ్మణులకు సభ్యులుగా అవకాశం కల్పించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించామని పేర్కొన్నారు.దేవాలయాల ఆస్తుల పరిరక్షణ తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని మంత్రి ఆనం ఉద్ఘాటించారు. ఇందుకోసం స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డీజీపీలతో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో హిందూ సంప్రదాయాలను పూర్తిగా భ్రష్టు పట్టించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ ధర్మానికి సంబంధించి ఇచ్చిన హామీలలో ఇప్పటికే 98 శాతం పూర్తి చేసిందని ఆయన స్పష్టం చేశారు.

## 'పట్టించుకోని చంద్రబాబు.. అదే జరిగితే రాష్ట్రం ఎడారి కావడం ఖాయం'

మెదకపోవడమే ఇందుకు నిదర్శమన్నారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌రెడ్డి. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన ఆయన.. 'ఆల్మట్టి ఎత్తు పెరిగితే రాష్ట్రం ఎడారి కావడం ఖాయమన్నారు. 'సాగునీరు, తాగునీరు దొరకని పరిస్థితి వస్తుంది. రాయసీమలో మరింత దుర్భిక్షం పెరుగుతుంది. –కర్ణాటక పనులకు సిద్ధం అవుతున్నా పట్టించుకోవడం లేదు. పొద్దుట లేచిన దగ్గర నుంచి ప్రచార ఆర్భాటాలే. కేంద్రంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఆల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకోవాలి. రాష్ట్రానికి ఆల్మట్టి శాపం చంద్రబాబు అసమర్థత ఫలితమే. చంద్రబాబు వల్ల రాష్ట్రానికి తీరని విఘాతం.

## వ్యక్తిత్వ వికాసంతోనే దేశ నిర్మాణం.. అదే ఆర్‌ఎస్‌ఎస్ మార్గం

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) అనేది కేవలం ఒక సంస్థ కాదని, వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణానికి పాటుపడే ఒక మహోన్నత శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. 'నేను' అనే అహాన్ని వీడి 'మనం' అనే సామూహిక భావన వైపు నడిపించే స్ఫూర్తిదాయక ప్రయాణమే సంఘ్ అని ఆయన అభివర్ణించారు.ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో బుధవారం జరిగిన ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్ కు ఎన్నో అనుబంధ సంస్థలు ఉన్నప్పటికీ, వాటన్నింటి లక్ష్యం ఒకటేనని, అదే 'జాతికే ప్రథమ స్థానం' అని స్పష్టం చేశారు. ఏ రెండు అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని ఆయన పేర్కొన్నారు.

## అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరం, తేలికపాటి శ్వాస సంబంధిత ఇబ్బందులతో ఆయన బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు, పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి.ఖర్గేకు గత రాత్రి అస్వస్థతగా అనిపించడంతో వైద్యుల సలహా మేరకు ఆయనను ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఒక ప్రత్యేక వైద్యుల బృందం ఆయన ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తోంది. జ్వరానికి గల కారణాలను నిర్ధారించేందుకు మరిన్ని పరీక్షలు చేస్తున్నట్లు తెలిసింది. ఖర్గే ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి యాజమాన్యం త్వరలోనే ఒక అధికారిక హెల్త్ బులెటిన్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం.82 ఏళ్ల ఖర్గే, వయసు రీత్యా సీనియర్ నేత అయినప్పటికీ రాజకీయంగా చాలా చురుగ్గా ఉంటున్నారు. ఇటీవల కాలంలో ఆయన వరుసగా పార్టీ కార్యక్రమాలు, సమావేశాలతో తీరిక లేకుండా గడుపుతున్నారు. ఆయన ఆరోగ్యంపై ఆందోళన వద్దని, పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణలోనే ఉంటారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# ఆలమట్టిపై కేటీఆర్‌వి పిచ్చి మాటలు

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు.ఆలమట్టి ప్రాజెక్టుపై మాజీ మంత్రి కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే పిచ్చి మాటలు మాట్లాడుతూ, అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంచవద్దని ఇప్పటికే సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని గుర్తుచేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు ఎత్తు పెరగకుండా అడ్డుకుంటామని, ఇందుకోసం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నామని తెలిపారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించినట్లు వెల్లడించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నదీ జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రానికి న్యాయం చేకూరిందని ఆయన అన్నారు.మరోవైపు, రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సమస్యపై చర్చించేందుకు తాను మంగళవారం ఉదయం ఢిల్లీకి వెళ్తున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సుమారు 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా, కేంద్రం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు మాత్రమే అనుమతి ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన 28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా కేంద్రమే కొనుగోలు చేయాలని కోరతామన్నారు.ఈ విషయంపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని గోదాములు, రైస్ మిల్లులు ధాన్యంతో నిండిపోయాయని, నిల్వ ఉన్న ధాన్యాన్ని తరలించేందుకు తక్షణమే 300 రైల్వే రేక్స్ (గూడ్స్ రైళ్లు) కేటాయించాలని కూడా కేంద్రాన్ని అభ్యర్థిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తి లేదని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలను నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం దీనిపై నిర్ణయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.మొదట చెరువులతో ప్రారంభించి పెద్ద ప్రాజెక్టుల వరకు విస్తరిస్తామని ఆయన తెలిపారు. ప్రతి సంఘానికి నీటి పారుదల శాఖ నుంచి ఒక అధికారి కన్వీనర్‌గా ఉంటారని వెల్లడించారు. రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్, సభ్యులతో చర్చించిన తర్వాత సంఘాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచాలన్న కర్ణాటక నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తామని ఆయన అన్నారు.తుమ్మిడిహట్టి ఆనకట్ట కోసం సవరణలతో డీపీఆర్ సిద్ధం చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కేబినెట్ ఆమోదం తర్వాత ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు చేపడతామని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అల్మట్టి ఎత్తు పెంచవద్దనే అంశంపై సుప్రీంకోర్టులో స్టే ఉందని తెలిపారు.అల్మట్టి ఎత్తు పెంపునకు తాము వ్యతిరేకమని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేస్తామని తెలిపారు. వాదనలు వినిపించడానికి సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనే కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని అన్నారు. రేపు ఢిల్లీకి వెళ్లి కేంద్రమంత్రిని కలుస్తానని చెప్పారు.

# ప్రభుత్వ పనులను ప్రజల్లోకి తీసుకెళ్లండి

మధ్య ఉన్న తేడాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు పలు కీలక అంశాలపై మాట్లాడారు.గత ప్రభుత్వం 'ట్రూ అప్' ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారం మోపిందని, కానీ తమ కూటమి ప్రభుత్వం 'ట్రూ డౌన్' పేరుతో ఛార్జీలను తగ్గిస్తోందని చంద్రబాబు తెలిపారు. పీక్ అవర్స్‌లో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయకుండా, స్వాపింగ్ విధానాన్ని అనుసరించడం వల్లే తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. సౌర, పవన విద్యుత్ వంటి సంప్రదాయేతర ఇంధన వనరులపై దృష్టి సారించామని ఆయన పేర్కొన్నారు.పెన్షన్ల పంపిణీ అంశాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్ర జనాభాలో 13 శాతం మందికి తమ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో పెన్షన్ల కోసం ఏటా కేవలం రూ.5,500 కోట్లు ఖర్చు చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రూ.33 వేల కోట్లకు పైగా పంపిణీ చేస్తోందని పోల్చి చెప్పారు. ఈ తేడాను ప్రజలు గమనించేలా చేయాలన్నారు."సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఈ విషయాన్ని ప్రజలకు చెప్పి, వారు ఈ పథకాలను ఓన్ చేసుకునేలా చూడాలి. పార్టీ నేతలు, కార్యకర్తల వ్యవహార శైలి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి," అని చంద్రబాబు స్పష్టం చేశారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు అందించే పథకం వంటి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ వైపు నిలిస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, కూటమికి లభించిన అద్భుత విజయాన్ని నిలబెట్టుకుంటూ పార్టీలను మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు. అధికారం చేపట్టిన తర్వాత మనం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అమరావతి నుంచి ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు సీఎం దిశానిర్దేశం చేశారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, పెన్షన్లు, విద్యుత్ సమర్థ నిర్వహణ అంశాలపై చర్చించారు. సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. చేసిన పనులను ప్రజలకు చెప్పుకోవాలని ఆయన సూచించారు.అప్పుడే ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. ప్రజలతో మమేకమై మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. సమర్థ పాలనకు, అసమర్థ పాలనకు తేడాలు వివరించాలన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పార్టీ ప్రతినిధులు వ్యవహరించాలని ఆయన సూచించారు.కూటమిగా ఉన్నాం.. ప్రజలు మనకు అద్భుత విజయాన్ని కట్టబెట్టారని తెలిపారు. అంతకు మించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. చేసిన పని చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రజల్లో మమేకమే కాదు.. ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ప్రతినిధుల వ్యవహార శైలితో పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. గత ప్రభుత్వం ట్రూఅప్?చార్జీల పేరుతో విద్యుత్?చార్జీలను పెంచిందన్నారు. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్?పేరుతో విద్యుత్?చార్జీలను తగ్గిస్తోందని తెలిపారు. సోలార్?, విండ్?వంటి సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టామన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్?ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. సీఐఐ పార్టనర్?షిప్?సమ్మిట్?కర్టెన్?రైజర్?కార్యక్రమానికి వారిద్దరు హాజరు కానున్నారు. ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. విశాఖ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను చంద్రబాబు, లోకేష్?ఆహ్వానించనున్నారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తో భేటీ కానున్నారు. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఢిల్లీకి చేరుకున్నారు.ప్రధాని మోదీని కూడా కలిసే అవకాశం ఉంది. అక్టోబర్ 16న కర్నూలులో జీఎస్టీ 2.0 కార్యక్రమానికి ప్రధాని మోదీని చంద్రబాబు ఆహ్వానించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలతో సీఎం భేటీ కానున్నారు. సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు సీఐఐ సదస్సులో పాల్గొంటారు.రాత్రి 8 గంటలకు అమిత్?షాతో భేటీ కానున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టే దిశగా వివిధ పారిశ్రామిక వేత్తలతో సీఎం చర్చలు జరిపే అవకాశం ఉంది. పలువురు కేంద్రమంత్రులను మంత్రి లోకేశ్ కలిసే అవకాశం ఉంది.

# టెర్రరిస్ట్ లాగా నన్ను చూశారు

తనను జైల్లో... అత్యంత దారుణంగా అధికారులు తనతో వ్యవహరించారని మండిపడ్డారు. తన లాకప్ లో అన్ని కెమెరాలు పెట్టారని సంచలన ఆరోపణలు కూడా చేశారు. తాను జైల్లో ఏది చేసినా... విజయవాడలో చూసేలా ఏర్పాట్లు చేశారని... సంచలన వ్యాఖ్యలు చేశారు వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి.తెలుగుదేశం ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు పెట్టిందని ఫైర్ అయ్యారు. వేధించడానికి తనపై కేసులు పెట్టారని మండిపడ్డ మిథున్ రెడ్డి.... దేవుడి దయ వల్ల బయటకు వచ్చానని వివరించారు. 73 రోజులపాటు తనను జైల్లో పెట్టారని.. పక్క ఖైదీ తో కూడా మాట్లాడకుండా ఇబ్బందులు పెట్టినట్లు సంచలన ఆరోపణలు చేశారు. ఎన్ని ఇబ్బందులు పెట్టిన గౌరవ కోర్టు తనకు బెయిల్ ఇచ్చిందని గుర్తు చేశారు. నేను ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని... ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను... గాలికి వదిలేసి.. వైసిపి నాయకులను అరెస్టు చేసి డైవర్షన్... చేస్తున్నారని మండిపడ్డారు. జైల్లో పడ్డ తనకు ప్రజలు అండగా ఉండడం గొప్ప విషయం అని తెలిపారు.ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయి, బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అధికార కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తనపై పెట్టినవి అక్రమ కేసులని, వీటిని చూసి భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. జైల్లో తనను ఒక ఉగ్రవాదిలా చూశారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, రాష్ట్రంలో మళ్లీ రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.జైలు నుంచి బయటకు వచ్చిన అనంతరం మిథున్ రెడ్డి ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మమ్మల్ని వేధించడం, మాపై కేసులు పెట్టడం మామూలే. కేవలం మమ్మల్ని మానసికంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ అక్రమ కేసులు పెట్టారు. ఇలాంటి వాటికి భయపడతామని అనుకుంటే అది వారి భ్రమే అవుతుంది. ఇవన్నీ ఒక్కరోజులోనే వీగిపోయే కేసులు" అని ఆయన కొట్టిపారేశారు.రెండున్నర నెలల పాటు జైలు జీవితం గడపాల్సి వచ్చిందని, అక్కడ తనను చాలా ఇబ్బందులకు గురి చేశారని మిథున్ రెడ్డి తెలిపారు. అయితే, తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు, తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలిచారని పేర్కొన్నారు. "మా అధినేత జగన్ మా వెంటే ఉన్నారు. మా కుటుంబానికి ఎవరికీ ఇవ్వని గుర్తింపు ఇచ్చారు. ఆయన కోసం, మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని తీసుకురావడం కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కొంటాం, ఎన్ని ఇబ్బందులైనా భరిస్తాం" అని ఆయన అన్నారు. కోర్టు ఆంక్షల కారణంగా కేసు గురించి ఎక్కువగా మాట్లాడలేనని, ఎన్ని కష్టాలు పెట్టినా అధైర్యపడేది లేదని ఆయన తేల్చిచెప్పారు.ఇజ్రాయెల్ అంగీకరించింది. ట్రంప్ ప్లాన్‌ను పలు దేశాలు స్వాగతిస్తున్నాయి. తాజాగా గాజాపై ట్రంప్ ప్రణాళికను భారత్ కూడా స్వాగతించింది.గాజాలో యుద్ధం ముగించేందుకు ట్రంప్ చేసిన ప్రణాళికను స్వాగతిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ట్రంప్ ప్రణాళిక పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గమని పేర్కొన్నారు. యుద్ధం ముగించి శాంతిని నెలకొల్పే ఈ ప్రయత్నానికి అందరూ మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఆ పోస్టు వైరల్ అవుతోంది.ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గాజాలో యుద్ధం ముగింపుకు ట్రంప్ 20 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించారు. ట్రంప్ ప్లాన్‌కు ఇజ్రాయెల్ అంగీకారం తెలిపింది. సోమవారం వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు ట్రంప్‌తో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భేటీ అయ్యారు. ఈ భేటీ అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. గాజాలో యుద్ధాన్ని ముగించడమే కాకుండా.. పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ఏర్పాట్లు జరగాలని కోరుకుంటున్నట్లు నెతన్యాహు ఈ సందర్భంగా తెలిపారుగాజాలో ఇజ్రాయెల్–హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ప్రతిపాదన పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలకు దీర్ఘకాలిక శాంతి, భద్రతను అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో సుస్థిరతకు ఈ ప్లాన్ దోహదపడుతుందని పేర్కొన్నారు.వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ అయిన అనంతరం ట్రంప్ ఈ 20 సూత్రాల శాంతి ప్రణాళికను అధికారికంగా వెల్లడించారు.

# బడుగుల వంచనలో జగన్ దిట్ట... 'నా ఎస్సీ, నా బీసీ' అంతా బూటకం

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో, జగన్ రెడ్డికి బలహీన వర్గాలపై ఉన్న ప్రేమ కూడా అంతేనని ఆయన ఎద్దేవా చేశారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో కీలకమైన ప్రభుత్వ పదవులు, ఛైర్మన్ పోస్టులు, ముఖ్య సలహాదారుల నియామకాల్లో జగన్ తన సొంత సామాజిక వర్గానికే పెద్దపీట వేశారని, ఈ విషయాన్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు.ఒక బీసీ నాయకుడైన చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేసే విషయంలో వైసీపీ అడ్డుపడటమే వారి బీసీ వ్యతిరేక విధానాలకు నిదర్శనమని పార్థసారథి విమర్శించారు. చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనను ఎందుకు అడ్డుకుంటున్నారో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి సందర్భాల్లో అనేక కుటుంబాలకు ఉద్యోగాలు, ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో బడుగు బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి కట్టుబడి ఉందని పార్థసారథి స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ కులస్తులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి, వారి ఆర్థిక పురోభివృద్ధికి బాటలు వేశామని తెలిపారు. అదేవిధంగా, వివిధ వర్గాలకు అందిస్తున్న ఆర్థిక సహాయం, గౌరవ వేతనాలను గణనీయంగా పెంచామని వివరించారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు హ్యాండ్లూమ్ పరిశ్రమకు విద్యుత్ యూనిట్లు మంజూరు చేయడం, నేతన్నలకు ఏటా ఆర్థిక సహాయం అందించడం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.యువతకు ఉపాధి కల్పనలో భాగంగా డీఎస్సీ ద్వారా 16,500 ఉపాధ్యాయ పోస్టులతో పాటు, పోలీస్, ఆరోగ్య శాఖల్లో వేలాది ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని పార్థసారథి గుర్తుచేశారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం వల్ల వేలాది మంది బలహీన వర్గాల నేతలు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో బలహీన వర్గాలపై జరిగిన దాడులు, అవమానాలను ప్రజలు గమనించారు కాబట్టే, 2019లో 151 సీట్లతో గెలిచిన ఆ పార్టీని 2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం బలహీన వర్గాలకు రక్షణగా నిలుస్తుందని, వారికి అన్యాయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. రేపు సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలి. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.రైతుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు.

# ఇప్పుడంతా గంటలు, సెకన్ల యుద్ధాలే

చెప్పారు. సంఘర్షణలు జరిగే విధానాన్ని శాటిలైట్లు, డ్రోన్లు, సెన్సార్లు సమూలంగా మార్చేశాయని అన్నారు. నెలల తరబడి యుద్ధాలు కొనసాగే రోజులు ఎప్పుడో పోయాయని తెలిపారు. శత్రుదేశాలతో సాయుధ పోరాటానికి గంటలు, సెకన్లలోనే తెరపడే పరిస్థితి వచ్చిందని స్పష్టంచేశారు. సోమవారం ఢిల్లీలో ఇండియన్ కోస్ట్‌గార్డ్(ఐసీజీ) కమాండర్ల 42వ సదస్సులో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు.మారుతున్న కాలంలో కొత్తగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే గుర్తించడానికి, విధి నిర్వహణలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేర్చడానికి రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని ఐసీజీ అధికారులకు సూచించారు. సైబర్, ఎలక్ట్రానిక్ యుద్ధరీతి అనేది ఇక ఎంతమాత్రం ఊహాత్మకం కాదని, అది వాస్తవ రూపం దాల్చిందని గుర్తుచేశారు. మన దేశానికి పెనుముప్పుగా మారిన సైబర్, ఎలక్ట్రానిక్ యుద్ధాలను ఎదుర్కోవడానికి ఎల్లవేళలా సర్వసన్నద్ధంగా ఉండాలని స్పష్టంచేశారు.ఒక దేశం మరో దేశంలోని వ్యవస్థలను నాశనం చేయాలని భావిస్తే శక్తివంతమైన క్షిపణులు ప్రయోగించాల్సిన అవసరం లేదని.. కంప్యూటర్లను హ్యాకింగ్ చేస్తే చాలని అన్నారు. సైబర్ దాడులు, ఎలక్ట్రానిక్ జామింగ్‌తో అల్లకల్లోలం సృష్టించవచ్చని తేల్చిచెప్పారు. ఇలాంటి అంతర్జాల దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, శిక్షణను, రక్షణ పరికరాలను ఆధునీకరించాలని ఐసీజీకి సూచించారు. నిఘా వ్యవస్థలను పటిష్టం చేసుకోవాలన్నారు. సైబర్ దాడులను క్షణాల వ్యవధిలోనే తిప్పికొట్టాలంటే కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

### సంప్రదాయ విధానాలు సరిపోవు

అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌ను కూ డా కలుపుకొంటే భారత్‌కు 7,500 కిలోమీటర్ల సముద్ర తీరం ఉందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. తీరప్రాంత భద్రత విషయంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయని చెప్పారు. వీటిని అరికట్టాలంటే అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, సుశిక్షితులైన సిబ్బంది, పటిష్టమైన నిఘా వ్యవస్థ అత్యవసరమని ఉద్ఘాటించారు. సముద్ర తీర ముప్పు కూడా ఆధునికతను సంతరించుకుందని వివరించారు.ఓడల్లో అక్రమ రవాణా, సముద్ర దొంగల గురించి గతంలో మాట్లాడుకున్నామని గుర్తుచేశారు. ఇప్పుడంతా జీపీఎస్ స్పూఫింగ్, రిమోట్‌తో నియంత్రించే పడవలు, ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థ, డ్రోన్లు, శాటిలైట్ ఫోన్లు, డార్క్‌వెబ్ వంటి వాటితో నేరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాద సంస్థలు సైతం ఆధునిక టెక్నాలజీని వాడుకుంటున్నాయని రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పుడు సముద్ర తీర ముప్పును ఎదిరించాలంటే సంప్రదాయ విధానాలు ఎంతమాత్రం సరిపోవన్నారు

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న : నామిని జగన్నాథం



**గట్టుప్పల్ అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్):** శ్రీశ్రీశ్రీ దుర్గామాత ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14వ వార్షికోత్సవం భాగంలో. కొలువై ఉన్న. దుర్గామాత ఈరోజు వెళ్ళమ కన్య. గ్రామం రామాలయం వద్ద . ఉన్న శ్రీ దుర్గా మాత. శ్రీ మహిషాసురవర్ధిని. దేవి అవతారంలో పూజలు అందుకున్నది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల్ మండల అధ్యక్షుడు నామిని జగన్నాథం మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నేత కంచుకట్ల సంపత్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రావుల రమేష్ రవి. మండల కాంగ్రెస్. సేవల అధ్యక్షుడు రావుల పర్వతాలు. అంతంపేట సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భీమనపల్లి లింగస్వామి గట్టుప్పల్ సబ్ ఇన్స్పెక్టర్. %ూ×%. సంజీవరెడ్డి. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రావుల ఎల్లప్ప మునుగోడు నియోజకవర్గం యూత్ మండల నాయకులు బాల మహేష్ సురి యాదయ్య గౌడ్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల శ్రీరాములు. భీమనపల్లి పెంటయ్య వెల్మకన్య కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భీమనపల్లి లింగస్వామి.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పంతులు గారు ఆదిత్య తివారి. అమ్మవారి పూజా కార్యక్రమం.. చేయడం జరిగినది అదేవిధంగా మండల సీనియర్ నాయకులు కంచికట్ల సంపత్ గారు తన వంతు సహాయంగా అన్నదాన కార్యక్రమం లో ఈరోజు తన. వంతు సహాయంగా.జరిపించడం జరిగినది. అదేవిధంగా నామిని జగన్నాథం. దుర్గామాత ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్. వారి కమిటీ సభ్యులకు3016 మూడువేల116 రూపాయలను. అందజేయడం జరిగింది. వారి వారి కుటుంబానికి ఆ అమ్మవారి ఆశీస్సులు. ఎల్లప్పుడూ వారి పైన ఉండాలని ఆ భగవంతుని మనసారా కోరుకుంటూ అసోసియేషన్లో. వారికి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగినది..

# తెలంగాణ ప్రజాస్వామిక సంఘం గోడ ప్రతుల ఆవిష్కరణ



**ఆలేరు అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** ప్రజా పోరాటాల ద్వారానే కార్మిక, కర్షక, ప్రజలకు న్యాయం జరుగుతుందని చిట్యాల శ్వేత తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆలేరు మండల కన్వీనర్ గుల్లపల్లి వెంకటేష్ అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన నాయకులతో కలిసి తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభ గోడపతులను ఆవిష్కరించారు (చిట్యాల శ్వేత ఆవిర్భావ సభ పోస్టర్ను). ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారం చేపట్టిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షాలు ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తూ, దేశంలో కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు భారతదేశంలో ప్రభుత్వ పరిశ్రమలను అప్పజెప్పేందుకు, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, అంబానీ, ఆదానిలకు దేశ సంపదను బుట్ట చెప్పేందుకు దారులు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగంలో ప్రైవేట్ పెట్టబడులకు అనుమతులు ఇస్తూ ఎల్ఐసి, ఎన్టిపిసి, రైల్వే, విమానం, ఓడరేవులను ప్రైవేటుపరం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బ్యాంకులలో లక్షల కోట్ల రూపాయలు దోచుకుతున్న ఆదాని, అంబానీలకు రుణ మాఫీ చేస్తూ, దేశానికే తలమానికంగా ఉన్న ఎర్రకోట ను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకు చేస్తున్న కుట్రలపై మండిపడ్డారు. కన్వీనర్ సిద్దాల నాగరాజు మాట్లాడుతూ 1992లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానాలను అమలు చేసిన ఫలితంగానే నూతన ఆర్థిక విధానాలలో భాగంగా శాశ్వత ఉద్యోగాలకు అవకాశం లేకుండా, అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాల నియమకాలు తీసుకువస్తున్నారని గుర్తు చేశారు. ఎన్నో ఏళ్లుగా కార్మికుల సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 10, 12 గంటలకు పెంచుతూ కార్మికులకు తీరని అన్యాయం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టం అమలు అమలు చేయాలని ప్రధాన డిమాండ్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అక్టోబర్ 12న తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభ విజయవంతం కోసం కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం నాయకులు సుదగాని శ్రీలత, రచ్చ రామ్ నరసయ్య, దూడాల కిష్టయ్య, శ్రీనివాస్, మోరిగాడి అశోక్, దూడల వీరస్వామి, ఉమ్మడిగాడి శ్రీను, ఉపేందర్, ప్రభాకర్, లింగయ్య, యాదగిరి, నరసయ్య, బిక్షపతి, సంతోష్, ఉప్పలయ్య, లక్ష్మణ్, శారాజీపేట యువకులు, తదితరులు పాల్గొన్నారు....

# సామాజిక మాధ్యమాలలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు




డిజిపి శివధర్ రెడ్డి హెచ్చరిక...

**హైదరాబాద్ అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** సామాజిక మాధ్యమాలలో అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అని నూతన డిజిపి శివధర్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో పింక్ బుక్, రెడ్ బుక్, బ్లూ బుక్ లు లేవని అన్నారు. పోలీసులకు తెలిసిందల్లా కాకి బుక్ మాత్రమేనని చెప్పారు. సామాజిక మాధ్యమాలలో తమకు ఇష్టం వచ్చినట్లు కుటుంబ సభ్యులను కించపరిచేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బిజీగా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఏ లక్ష్యంతో నన్ను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు మాకు మొదటి ఛాలెంజ్ అని చెప్పారు. శాంతిచంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. పోలీసు శాఖలో 17వేల ఖాళీలు ఉన్నాయని, ఆ నియమకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బేసిక్ పోలీసింగ్ తో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, మరింత సమర్ధవంతంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. మావోయిస్టు పోలీస్ బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల ఒక ప్రకటన విడుదల చేశారని గుర్తు చేశారు. మావోయిస్టులు బయటకి రావడానికి, ఆయుధాలు వదిలిపెట్టడానికి నిర్ణయం తీసుకున్నామని ఆ ప్రకటనలో తెలిపారని అన్నారు. ప్రధాన కార్యదర్శిగా బసవరాజు ఉన్నప్పుడే ఆరు నిర్ణయం జరిగిందని వేణుగోపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నట్లు గుర్తు చేశారు. వేణుగోపాల్ ఇచ్చిన ప్రకటనను జగన్ ఖండించినట్లు తెలిపారు. ప్రజా పోరాటపంథ విజయవంతం కావడంలేదని మావోయిస్టులే అంటున్నారని చెప్పారు. పోలీసులు వేధిస్తున్నారు అని భయం లేకుండా, ఇలాంటి సంశయం లేకుండా మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు. చాలామంది ఇప్పటికే పార్టీ నుండి బయటకు వస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జాతీయ నాయకురాలు సుజాతక్క లొంగిపోయారని ప్రకటించారు. మావోయిస్టులతో మాకు ఇక్కడ సమస్య లేనప్పుడు వాళ్లతో చర్చలు అనవసరం అని అన్నారు. సైబర్ భద్రత, ఈగల్ బృందం లకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బేసిక్ పోలింగ్, విజువల్ పోసింగ్ మానిటరింగ్ సిస్టం అభివృద్ధి చేస్తామని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్నట్లు ఏమీలేదని మాకు ఉన్నదంతా కాకి బుక్ అని అన్నారు. పింకు బుక్ గురించి మాకు తెలియదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

# జిల్లా పరిషత్ చైర్మన్ డ్రెస్ లో మంత్రి అనుచరుడు



**బూర్గంపాడు అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ రేసులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు, బూర్గంపాడు సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి బరిలో నిలవనున్నట్లు జిల్లాలో విస్తృతంగా ప్రచారం సాగుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ స్థానం జనరల్ స్థానంగా ప్రకటించడంతో జిల్లాలో ఈ అంశంపై చర్చనీయాంశంగా మారింది. చైర్మన్ పదవి దక్కించుకోవాలని పలువురు ఆశావాహులు పోటీ పడుతుండగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ముందు నుండి వీర విధేయుడిగా, ప్రధాన అంచెడుగా పేరు ఉన్న వెంకటేశ్వర్లు బరిలో ఉంటున్నట్లు విస్తృతంగా ప్రచారం సాగుతోంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వెంకటేశ్వర రెడ్డి అనేక ఇబ్బందులను, నిర్బంధాలను ఎదుర్కొని ప్రత్యాధులకు దీటుగా తన అభిమాన నాయకుడు కోసం అవిశ్రాంతంగా శ్రమించారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పాయం వెంకటేశ్వర్లు విజయం కోసం వెంకటేశ్వర రెడ్డి తనవంతు కృషి చేయడమే కాకుండా మణుగూరు సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల ఇంచార్జిగా వ్యవహరించి, విజయాన్ని అందించారు. గత పార్లమెంటు ఎన్నికలలోనూ, ఎమ్మెల్సీ ఎన్నికలలోను పోతిరెడ్డి కీలకంగా వ్యవహరించారు. పినపాక నియోజకవర్గం లో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోసం పాటుపడుతూ, అంకితభావంతో పనిచేస్తున్న బూర్గంపాడు సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డికి జిల్లాలోని జడ్పిటిసి జనరల్ స్థానాలలో ఏదో ఒకటి కేటాయించి, జడ్పీ చైర్మన్ పదవికి అవకాశం కల్పించాలని పొంగులేటి అభిమానులు, పోతిరెడ్డి అనుచరులు కోరుతున్నారు. అదృష్టం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే......

# రామసముద్రానికి దారి చూపండి....

ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలి....

**ఆలేరు అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని రామసముద్రం కు వెళ్లే దారిలోని జాతీయ రహదారి 163 బైపాస్ పై అండర్పాస్ బ్రిడ్జి నిర్మించడం వలన ప్రమాదాలను నివారించవచ్చునని గ్రామస్తులు అన్నారు. నిత్యం ఈ ప్రాంతానికి వెళ్లే రైతు, గీత, రోజువారి కూలీలు రోడ్డు దాటడానికి పడుతున్న ఇబ్బందులు వర్ణాతీతం అని తెలిపారు. ఇప్పటికే అనేకమంది రోడ్డు ప్రమాదానికి గురై, అంగవైకల్యం, మృత్యువాత పడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వందలాదిమంది ప్రయాణించే ఈ దారిలో ఎప్పుడు ఎవరికి ఏం జరుగుతుందో అని భయపడుకుంటూ రోడ్డు దాడాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అండర్పాస్ బ్రిడ్జి నిర్మించి, మాదాల నివారణ కోసం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే, ఎంపీ, ముఖ్యమంత్రి సైతం కలిసి వినతి పత్రం అందజేశామని తెలిపారు. అయినప్పటికీ నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. సమస్యని వెంటనే పరిష్కరించాలని రైతులు, గీత కార్మికులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రామసముద్రానికి వెళ్లే బైపాస్ రోడ్డును దాటడానికి ఎదురవుతున్న భయంకర పరిస్థితులను అర్థం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపట్టాలని కోరారు. వెంటనే తాత్కాలికల మార్గాలు, సంకేతాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.....

# పెన్షన్ల పంపిణీ తో దసరా పండుగ ముందే వచ్చేసింది



**చెరుకుపల్లి అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని ప్రతినెల పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీతో దసరా పండుగ ముందే వచ్చేసింది బుధవారం మండలంలోనీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు మండల స్పెషల్ ఆఫీసర్ ఎం మాధవి చేతుల మీదగా పంపిణీ చేశారు మరియు డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎంపీడీవో షేక్ మెహబూబ్ సుభాని డిప్యూటీ ఎంపీడీవో కే జి ఏ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు

# శ్రీకనకదుర్గ అమ్మవారి నవరాత్రుల్లో 10 వరోజు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అవతరించి భక్తులకుదర్శనం ఇచ్చిన అమ్మవారు.



**కాకినాడ అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ మహాలక్ష్మి నగర్ లో వేంచేసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నవరాత్రుల్లో 10 వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు...అమ్మవారికి అర్చనలు ప్రత్యేక కుంకుమార్చన నిర్వహించిన ఆలయ అర్చకులు సునీల్ శర్మ. ఈసందర్భంగా శర్మ మాట్లాడుతూ శ్రీరాజరాజేశ్వరీదేవి సకలభువన బ్రహ్మాండాలకు ఆరాధ్య దేవతగా పూజలందుకుంటుందని శ్రీరాజరాజేశ్వరి దేవి స్వప్రకాశ జ్యోతి స్వరూపిణి ఇచ్ఛా- జ్ఞాన-క్రియా శక్తులను తన భక్తులకు వరాలుగా అనుగ్రహిస్తుందని ఈమె యోగమూర్తి మాయా మోహిత మానవ మనోచైతన్యాన్ని రాజరాజేశ్వరీ దేవి ఉద్దీపితం చేస్తుందని అనంత శక్తి స్వరూపమైన శ్రీ చక్రానికి ఈమె అధిష్టాన దేవతయని,శ్రీ రాజరాజేశ్వరి అవతారంలో అమ్మ ఒక చేతిలో చెరకుగడ, ఇంకోచేతిలో అభయముద్రతో భక్తులను అనుగ్రహిస్తూ దర్శనం ఇస్తుందని చెరకురసం అత్మజ్ఞానాన్ని సూచిస్తుందని దుష్టులను-దురహం కారులను శిక్షించుటకు అంకుశం-పాశం ధరించి ఉంటుందని,శ్రీ రాజరాజేశ్వరీదేవి ప్రశాంతమైన చిరునవ్వు-చల్లని చూపు భక్తులను అను గ్రహిస్తాయని లలితా సహస్రనామం పారాయణం చేసి అమ్మవారికి కుంకుమార్చన చేయా లని,అలాగే శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి గాజుల పూజ నిర్వహించడం జరిగినదని,గాజులు సౌభాగ్యానికి,శుభానికి ప్రతీకయని,దీనిని అమ్మవారికి అర్పించడం ద్వారా భక్తులకు సౌభాగ్యాన్ని, సంపద కలుగుతుందని ఈ సందర్భంగా శర్మ తెలిపారు.

# శ్రీలలితాదేవి అమ్మవారి నవరాత్రులలో 10వ రోజు మహిషాసుర మర్ధిని దేవిగా అవతరించి భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**యానం అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్):** యానంలో వేంచేసిన శ్రీలలితాదేవి అమ్మవారి నవరాత్రులలో 10వ రోజు మహిషాసుర మర్ధినిదేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు-కుంకుమార్చనలు నిర్వహించిన ఆలయ అర్చకులు మానేపల్లి గణేష్.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ మహిషాసుర మర్ధిని దేవి దేవీనవరాత్రులలో అత్యుగ్రరూపముగా సర్వసిద్ధులను ప్రసాదించే శక్తి అవతారమని, దుర్గాదేవి మహిషున్ని ఎదిరించి తొమ్మిది రోజులు తీవ్రంగా పోరాడుతుందని, నవజాత దుర్గ సింహంపై స్వారీచేస్తూ మహిషాసురుడిపై యుద్ధంచేసి అతన్ని వదించినందువలన ఆమెకు మహిషాసుర మర్ధిని అనిపేరు వచ్చిందని,ఈతల్లిని పూజిస్తే సకలదేవతల అనుగ్రహం కలుగుతుందని మరియు మహిషాసుర మర్ధిని ఆరాధన వల్ల భయాలన్నీ తొలగిపోయి సర్వ కార్యాల్లో విజయం సిద్ధిస్తుందని,లోకంలో సాదించలేనిది ఏదీ ఉండదని ఈరోజున ఈ అమ్మను పూజిస్తే శత్రుభయం తొలగి సకల విజయాలు కలుగుతాయని,సకల దేవతలను పూజించిన ఫలితం దక్కుతుందని ఈ సందర్భంగా మానేపల్లి గణేష్ తెలిపారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పిఆర్ఓ సురేష్



**తుర్కపల్లి అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండల కేంద్రంలోని జై భవాని యూత్ సభ్యులు విజయదశమి పర్వదినం సందర్భంగా నెలకొల్పిన అమ్మవారి మండపంలో దుర్గామాతను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వీఆర్వో ఆదిమూలం సురేష్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షంతో తుర్కపల్లి ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సాయిరాం, సాయికిరణ్, కళాసికం బాలు, గణేష్, కార్తీక్, మండప నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు....

# ఆయుధ పూజాలో పాల్గొన్న గుడిపాటి



**ఆలేరు అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** విజయదశమి పర్వదినం సందర్భంగా బుధవారం నాడు హైదరాబాదులోని హయత్ నగర్ లో గల మదర్ డైరీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఆయుధ పూజా కార్యక్రమానికి మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ పాలకవర్గ సభ్యులు, ఎండి కృష్ణ, డీజీఎంలు, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు....

# బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సురేందర్ రెడ్డి



**ఆలేరు అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న జాలపూకు సురేందర్ రెడ్డి బుధవారం నాడు తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన సురేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువా మెడలో కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మండల కార్యదర్శి దూసరి మురళి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధాప్య దినోత్సవ వేడుకలు....









**ఆలేరు అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** ప్రపంచ వృద్ధాప్య దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో మేరా శివ భారతి సౌజన్యంతో మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరిలోని సహృదయ వృద్ధాశ్రమంలోని 45 మంది వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు, మాజీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు మంద సోమరాజు, ఆలేరు ఎస్టిఓ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు, కమాండర్ పూల చంద్రకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు చిందం విజయ్ కుమార్, సురేందర్, పారునంది రాహుల్ తేజ, మాధవ్ కిరణ్, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పూల కళ్యాణ్, సహృదయ వృద్ధాశ్రమ నిర్వాహకులు రఫీ, తదితరులు పాల్గొన్నారు....

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్టిఐ కమిషనర్ బో రెడ్డి....



**తుర్కపల్లి అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ గ్రామీణ వైద్యులు డాక్టర్ చెన్నకేశయ్య మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మంగళవారం రాత్రి మృతురాలి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# అమ్మవారిని దర్శించుకున్న క్యామ





**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** విజయదశమి పర్వదినం సందర్భంగా నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలలో బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షంతో భువనగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మండప నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు....

# సకుటుంబ సమేతంగా విజయవాడ కనకదుర్గ మాత నుదర్శించుకున్న బీర్ల దంపతులు...





**ఆలేరు అక్టోబర్ 1.(అఖండభూమి న్యూస్):** విజయదశమి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగరంలోని శ్రీ కనకదుర్గ మాతను బుధవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనితలు సకుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలతోపాటు ఆలేరు నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.....

అఖండ భూమి

గురువారం 02-10-2025

# రాజమండ్రి నుండి తిరుపతి కి నూతన విమాన సర్వీస్ ప్రారంభం

కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారి సమక్షంలో విమాన సర్వీస్ ప్రారంభం





**రాజమహేంద్రవరం అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్):** అక్టోబర్ ఒకటో తేదీ నుండి రాజమహేంద్రవరం నుండి తిరుపతి అలయన్స్ ఎయిర్ కొత్త విమాన సర్వీసులు ప్రారంభించారు. ఉదయం 9 గంటలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారి ఆధ్వర్యంలో విమాన సర్వీస్ ప్రారంభించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు..వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ గారు, రాజమండ్రి సిటీ శాసనసభ్యులు శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు, రాజమండ్రి రురల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు, అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారు, రుడా ఛైర్మన్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి గారు, జనసేన పార్టీ నాయకులు వై. శ్రీను గారు, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ , నార్త్ జోన్ డిఎస్పీ శ్రీకాంత్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు మాట్లాడుతూ రాజమహేంద్రవరం నుండి తిరుపతికి విమాన సర్వీసు ద్వారా ప్రజలు సులభంగా ప్రయాణించవచ్చు తెలియజేశారు. ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వేగవంతమైన, సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో కొత్త విమాన సర్వీస్ ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇర్లపాడులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట అక్టోబర్ 01 ( అఖండ భూమి న్యూస్):** అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం.. అవినీతికి తావులేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని, ప్రజలు మెచ్చేలా పనులు చేసినప్పుడే ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరువస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి తెలిపారు. బుధవారం ఆయన నాదెండ్ల మండల పర్యటనకు వెళ్లిన సందర్భంలో ఇర్లపాడులో 40లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణ పనుల్ని పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులు, కాంట్రాక్ట్ సిబ్బందితో మాట్లాడిన ప్రత్తిపాటి.. అనుకున్న సమయానికంటే ముందే పూర్తి చేయాలని వారికి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు తగినట్టుగా పనులు జరిగేలా చూడాలని, నిర్లక్ష్యం, అవినీతికి చోటులేకుండా సకాలంలో అభివృద్ధిపనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. పనులు పరిశీలించిన ప్రత్తిపాటి వెంట టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, గట్టినేని రమేష్ తదితరులున్నారు.

# పెన్షన్ల పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు గొంప సత్యనారాయణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం పేదరిక నిర్మూలనలో భాగంగా అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు బట్వాడా ప్రతినెల 1వ తారీఖున ప్రతిపించినదారుడికి ఇంటింటికి వెళ్లి అందించడం జరిగింది అందులో భాగంగా బుధవారం మర్రిపాలెం పంచాయతీ శివారు వెన్నలపాలెంలో పింఛన్లు వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గంప సత్యనారాయణ వైడిపేట గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లైన్మెన్ లోవరాజు తదితరులు పాల్గొన్నారు

# జగన్ అప్పులు.. రాష్ట్ర సమస్యల్ని చంద్రబాబు తన క్రెడిబులిటీతో అధిగమిస్తున్నారు : ప్రత్తిపాటి

దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యం కాని విధంగా సామాజిక పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే

16 నెలల్లో పేదలకు ఎన్టీఆర్ భరోసా కింద రూ.50 వేలకోట్లు పంపిణీ చేసిన ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

పట్టణంలోని 28, 29 వార్డుల్లో , నాదెండ్ల మండలం సాతులూరులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్):** సామాజిక పింఛన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికే తలమానికంగా నిలిచిందని, ఏ రాష్ట్రానికి సాధ్యం కాని విధంగా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కేటగిరీల వారీగా పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. 1 వ తేదీని పురస్కరించుకొని బుధవారం ఉదయమే పట్టణంలోని 28, 29 వార్డులు, నాదెండ్ల మండలం సాతులూరులో ఏర్పాటుచేసిన 'ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు.. పేదల సేవలో కూటమిప్రభుత్వం' కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొని, స్వయంగా పింఛన్లు అందించి లబ్ధిదారులతో మాట్లాడారు. పట్టణంలో పెన్షన్ల పంపిణీ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

### 50 వేలకోట్లు పేదలకు అందించిన ఏకైక రాష్ట్రం ఏపీనే..

ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని లూఠీ చేసిన జగన్ రెడ్డి అప్పులు అప్పగించి వెళ్లినా, రాష్ట్రాన్ని సమస్యల్లో ముంచినా ఎక్కడా వెనకడుగు వేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు తన క్రెడిబులిటీ (విశ్వసనీయత) తో ప్రజలకు మేలు చేస్తున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. ప్రతి ఇంటికి పెద్దకొడుకునై అండగా ఉంటానన్న హామీని తూచా తప్పకుండా నెరవేర్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కువ సామాజిక పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని, తర్వాత హార్యానే మాత్రమే రూ.2,600లతో రెండో స్థానంలో ఉందని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రాన్ని ఆర్థిక సమస్యలు పీడిస్తున్నా.. అనేక ఇబ్బందులున్నా వాటిని అధిగమిస్తూ, తనకున్న విశ్వసనీయత, అనుభవంతో ప్రజల సంతోషం కోసం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ నేటివరకు ప్రజా నాయకుడు చంద్రబాబు రూ.50 వేలకోట్లు పింఛన్ల రూపంలో అందించారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. జీఎస్టీ ప్రయోజనాలతో పాటు విద్యుత్ రంగంలో ముఖ్యమంత్రి చేపట్టిన సంస్కరణల వల్లనే రూ.1000కోట్ల (రూ.923 కోట్లు) వరకు ట్రూడౌన్ లబ్ధిని ప్రజలు పొందుతున్నారన్నారు. ప్రజలకు ఆదాయం పెరిగి, ఆర్థిక ఇబ్బందులు లేనప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. చంద్రబాబు కష్టాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని, వారి మద్ధతుతో ఆయన మరిన్ని సంస్కణలు అమలుచేస్తారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. దేశంలోని ముఖ్యమంత్రులందరూ చంద్రబాబు ఆలోచనల్ని గ్రహిస్తూ, ఆయన్నే ఆదర్శంగా తీసుకుంటున్నారని, ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సూపర్ -6 పథకాలు దేశానికే రోల్ మోడల్ గా నిలిచాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యానారాయణ, రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, యడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, తెలుగు మహిళ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి ప్రయత్నం లోనే డీఎస్సీ పోస్ట్



**ఆలమూరు, అక్టోబర్ 1( అఖండ భూమి న్యూస్):** డీఎస్సీ విజేతల విశేషాలు భలే గమ్మత్తుగా ఉన్నాయి.ఒక్కొక్కరిది ఒకో స్టోరీ.ఎప్పుడూ ఐఏఎస్,ఐపీఎస్, గ్రూప్ 1, గ్రూప్- 2 విజేతల సక్సెస్ స్టోరీలే కాదు. అప్పుడప్పుడు పల్లెటూర్లో ఉండే మట్టిలో మాణిక్యాల గురించి కూడా తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.రాష్ట్ర వ్యాప్తంగా ఏడేళ్ల తర్వాత 3,12,450 మంది అర్హత కలిగిన వాళ్ళు మెగా డీఎస్సీ పరీక్ష రాస్తే అందులో 15,941 మంది నియామక ఉత్తర్వులు అందుకున్నారు.అంటే ఇరవై మందిలో ఒక్కరు. ఇప్పుడు చెప్పుకోబోయే అమ్మాయిది సూపర్ డూపర్ సక్సెస్ స్టోరీ కాదు.కాకపోతే ఈ స్టోర్ లో కూడా ఎంతో ఆసక్తి,ఆశ్చర్యకరమైన విశేషాలు దాగి ఉన్నాయి. ఈ అమ్మాయి పేరు దంగేటి స్వప్న. ఊరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల.హిందీ పండిట్ (స్కూల్ అసిస్టెంట్) పోస్ట్ కొట్టింది మొదటి ప్రయత్నం లోనే. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు హిందీపై ఏమాత్రం పట్టు ఉండదు. అయితే ఈ అమ్మాయికి హిందీ పై శ్రద్ధ పెరగడానికి కారణం తండ్రి ఏడుకొండలు (కొండబాబు) కారణం.ఆ రోజుల్లో డిగ్రీ చదివిన కొండబాబు ఉద్యోగం దక్కలేదు. అంటే పెద్దగా ప్రయత్నం కూడా చేయలేదు. ఎందుకంటే అతను ఆర్థిక పరిస్థితి బాగుండేది వ్యాపారం చేసి సక్సెస్ సాధిద్దాం అనుకున్నారు. అయితే అప్పట్లో ఈయనకు హిందీ సినిమాలు అంటే పిచ్చి. పిచ్చేమి కాదులేండి... అప్పట్లో దూరదర్శన్ లో ఆ సినిమాలే వచ్చేవి. ఇప్పట్లా మనకి కావాల్సిన సినిమాలు చూసే అవకాశం ఉండేది కాదు.చాలా మంది అర్థం కాని ఆ సినిమా జోలికి వెళ్లే వారు కాదు. హిందీలో వచ్చే మహాభారతం తప్ప. కొండబాబు హిందీ సినిమాలు చూసి చూసి ఆ భాష పై పట్టు సాధించాడు. ఆయనకు జోష్న,స్వప్న అనే ఇద్దరు అమ్మాయిలు. పెద్ద అమ్మాయికి ఈ హిందీ అభిమానాన్ని అంటించలేదు కానీ స్వప్నకు మాత్రం బలంగానే హిందీ భాష పై పట్టు వచ్చేలా చేశాడు. స్వప్న చొప్పెల్ల ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి వరకు చదివింది. అక్కడి నుంచి చెముడులంక జిల్లా పరిషత్ హై స్కూల్లో 6 వ తరగతి నుండి పదో తరగతి చదివి 9.5 పాయింట్లు తో స్కూల్ టాపర్ గా నిలిచింది.ఈ స్కూల్లో కూడా కొన్ని ఆసక్తి కరమైన విషయాలు జరిగాయి. హిందీ టీచర్ సునీత స్వప్నను పూర్తిగా తనవైపుకు తిప్పేసుకుంది. ఎలాగైనా హిందీ పండిట్ సాధించాలని ఆ టీచరు విశ్వ ప్రయత్నం చేశారు. అలాగే ఆ క్లాస్ టీచర్ రాజేశ్వరి కూడా స్వప్నను సొంతం చేసుకున్నారు.చదువుపై తనకున్న ఆసక్తిని గమనించి కేవలం హిందీ మీదే కాకుండా అన్ని సబ్జెక్టుల మీద పట్టు సాధించేందుకు విశేష కృషి చేసేవారు.ఆ ఇద్దరు టీచర్లు స్వప్న జీవితంలో ఓ మైలు రాయిగా చెప్పుకోవాలి. హైస్కూల్ విడిచి ఇన్నేళ్లు అవుతున్న ఆ ఇద్దరు టీచర్ల ఆలోచనలు ఎప్పుడూ స్వప్న గురించే ఉండేవి. ప్రస్తుతం రాజేశ్వరి మండపేట మండలం ద్వారపూడి గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం గా ఉండగా సునీత ఆవిడ దగ్గర హిందీ టీచర్ గా పని చేస్తున్నారు. స్వప్న ఉద్యోగం సాధిస్తే కుటుంబ సభ్యులతో సమానంగా ఆనంద పడుతున్నారు ఈ ఇద్దరు టీచర్లు. పదో తరగతి పూర్తయిన తర్వాత స్వప్న ఏమి చదవాలని తర్జనభర్జనలో పడింది. ఆర్ట్స్ గ్రూపు తీసుకోవడం కంటే బైపిసి తీసుకుంటే భవిష్యత్ బాగుంటుందని భావించింది. చివరకు మండపేట విజ్ఞాన్ కాలేజీలో ఇంటర్ బైపిసి 919 మార్కులతో ఉత్తీర్ణ సాధించింది.కాని ఆ తర్వాత బ్రేక్ పడింది. అగ్రికల్చర్ బీఎస్సీ చదవడానికి ప్రభుత్వ కళాశాలలో సీటు దక్కలేదు. ప్రైవేట్ కళాశాలలో చదవడానికి ఆర్థిక స్థోమత సరిపోదు. అదేంటి వాళ్ళ నాన్నగారిది మెరుగైన ఆర్థిక పరిస్థితి అని చెప్పారు కదా అనొచ్చు. అయితే తండ్రి కొండబాబు ఆర్థిక పరిస్థితి బోల్తా పడింది. ఇటుక బట్టీలు పెట్టి తీవ్రంగా నష్టపోయారు. లక్షలాది రూపాయలు అప్పుల పాలయ్యారు. ఈ పరిస్థితుల్లో ఇద్దరు పిల్లలు చదువులు ఎలాగనే బెంగతో కొట్టుమిట్టాలాడారు.ఎంతో కొంత సంపాదించాలని దుబాయ్ వెళ్లారు. అక్కడ కూడా అనుకున్న ఫలితాలు సాధించలేక తిరిగి వచ్చేసారు.ఇప్పుడు చిన్న ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతోనే ఇద్దరు పిల్లలు చదువులు సాగించారు.చివరికి మండపేట విద్యావికాసలో బీఎస్సీ అయిష్టంగానే స్వప్న పూర్తి చేసింది.ఎందుకంటే ఆ చదువుకు హిందీకి సంబంధం లేదు. అయితే ఆతర్వాత బొమ్మూరులో ఉన్న ఎస్కెవైఎన్ హిందీ పండిట్ ట్రెయినింగ్ సెంటర్ లో హిందీ పండిట్ కోర్సు పూర్తి చేసింది. అలాగే ఎమ్ఎ హిందీ ఇగ్నో యూనివర్సిటీ లో చదివింది. డీఎస్సీ ప్రకటన ఇవ్వగానే శ్రీకాకుళం శ్రీ గౌరీ హిందీ విద్యానిలయంలో కోచింగ్కి వెళ్ళింది.అక్కడ ఈ అమ్మాయికి హిందీలో ఉన్న ప్రావీణ్యతను గుర్తించి ఆ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చదివించారు.స్వప్న కష్టపడి చదివి ఓపెన్ క్యాటగిరిలో హిందీ స్కూల్ అసిస్టెంట్ 24 ర్యాంకు సాధించింది. తండ్రి చిన్నప్పుడు వేసిన హిందీ బీజం అనేక మలుపులు తిరిగి చివరకు హిందీ పండిట్ అవ్వడానికి కారణమైంది. అమ్మాయిలకు చదివించినా ఉద్యోగాలు రావని పెళ్లి చేసేయమని అయినవాళ్లు ఉచిత సలహాలు ఇచ్చినప్పటికీ తల్లిదండ్రులు కొండబాబు, ఉమా వెంకటలక్ష్మిలు తొందరపడకుండా స్వప్న చదువుకే ప్రాధాన్యత ఇచ్చారు. ఇక్కడ స్వప్న అక్క జ్యోష్న గురించి కూడా చెప్పుకోవాలి. ఆ అమ్మాయి కూడా చొప్పెల్ల ఎలిమెంటరీ స్కూలులో చదివి పదో తరగతి చెముడులంక జెడ్పీ హైస్కూల్ లో పూర్తి చేశారు. అలాగే మండపేట విద్యావికాస్ లో ఇంటర్ చదివింది. అనంతరం రావులపాలెం సత్యసాయి కళాశాలలో డిఎడ్ డిప్లొమా ఎడ్యుకేషన్ పూర్తి చేసి 2018 డిఎస్సీ రాసింది. కాని అదృష్టం కలసి రాలేదు. పెళ్లి అయిపోయినప్పటికీ భర్త సహకారంతో 2025 డిఎస్సి కి సిద్ధమైంది.అయితే అదే సమయంలో డెలివరీ కావడంతో కోచింగ్ కష్టమై ఉద్యోగాన్ని ఈసారి కూడా సాధించలేకపోయింది. ఎప్పటికైనా టీచర్ అవుతానని జ్యోష్న మాత్రం పట్టుదలతోనే ఉంది.ఆ అమ్మాయి కూడా టీచర్ ఉద్యోగం సాధించి గ్రామీణ ప్రాంతాల్లో అమ్మాయిలకు ఆదర్శంగా నిలవలని కోరుకుందాము.

# 16 నెలల క్రితమే రాష్ట్రప్రజలు రాక్షసపాలనను తుదముట్టించారు : ప్రత్తిపాటి

దుర్గమ్మ తల్లి ఆశీస్సులు, అనుగ్రహంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తాను అనుకున్న లక్ష్యసాధనలో, ప్రజారంజక పాలనలో విజయం సాధించాలని అమ్మవారిని వేడుకున్నా : ప్రత్తిపాటి





**చిలకలూరిపేట అక్టోబర్ 01 ( అఖండ భూమి న్యూస్):** దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా నేడు మహర్నవమి సందర్భంగా మహిషాసుర మర్ధిని అలంకారంలో ఉన్న కనకదుర్గమ్మ తల్లిని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం సాయంత్రం దర్శించుకున్నారు. దర్శనంలో భాగంగా ఆలయ ఛైర్మన్, అధికారులు, అర్చకులు ప్రత్తిపాటికి ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదాశ్వీరచనం అందచేసి, తీర్థ ప్రసాదాలు అందించారు. దర్శనానంతరం ఆలయం వెలుపల ప్రత్తిపాటి మాట్లాడుతూ. మహిషాసుర మర్ధిని అలంకారంలో ఉన్న విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దేశవ్యాప్తంగా విజయదశమిని జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారమన్నారు. గతపాలకులు సాగించిన విధ్వంసకర, దుర్మార్గ పాలన నుంచి ప్రజలు ఎప్పుడో బయటపడ్డారని, 16 నెలల క్రితమే రాక్షసపాలన నుంచి రాష్ట్రప్రజలకు విముక్తి కలిగిందని ప్రత్తిపాటి చెప్పారు. గత పాలకులు తమకు చేసిన అవమానాలు.. వేధింపులకు ప్రతిగా రాష్ట్ర మహిళలు అపర కాళికలై దుర్మార్గ, ఆటవిక పాలనను అంతంచేసి, రాష్ట్రప్రజలకు మేలు చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమిప్రభుత్వం నాటినుంచి నేటివరకు ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా విరామం లేకుండా పనిచేస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు వయసును అవహేళన చేసిన వారు.. శాసనసభకు రావడానికే జంకుతుంటే.. ముఖ్యమంత్రి మాత్రం తనదైన శైలిలో పరిపాలనను పరుగులు పెట్టిస్తున్నాడని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. గత పాలకులు వివిధ మార్గాల్లో ప్రజల్నిదోచుకోవడమే ధ్యేయంగా వారి జేబులు గుల్లచేస్తే.. నేడు చంద్రబాబు ప్రభుత్వ ఆదాయాన్ని నిస్వార్థంగా ప్రజలకు పంచుతున్నారన్నారు. ప్రజా నాయకుడికి.. ప్రజల్ని దోచేవారికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు ఇప్పటికే గ్రహించారన్న ప్రత్తిపాటి.. నిత్యం దుష్ప్రచారం చేస్తూ, ప్రభుత్వంపై నిందలేస్తున్న వైసీపీ నాయకులకు తగిన విధంగా బుద్ధి చెప్పాలని ప్రజల్ని కోరుతున్నానన్నారు. అమ్మవారి అనుగ్రహం... శుభాశీస్సులు ప్రజలపై ఉండాలని, తాను అనుకున్న లక్ష్యసాధన దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టిన ప్రతి కార్యం విజయవంతమై రాష్ట్రం శీఘ్రగతిన అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా దుర్గమ్మను వేడుకున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

# జీఎస్టీ తగ్గింపు ఫలాలు ప్రజలకు అందితేనే పాలకుల నిర్ణయాలకు సార్థకత : ప్రత్తిపాటి






జీఎస్టీ రెండు శ్లాబులు విధానం.. తగ్గింపు ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యాపారవర్గాలదే.

ప్రజల కొనుగోలు శక్తి పెరిగితేనే వ్యాపారులకు లబి చేకూరి, రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది.

పలు దుకాణాలకు వెళ్లి వ్యాపారులు, వినియోగదారులతో మాట్లాడి, జీఎస్టీ సంస్కరణలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే

నాదెండ్ల మండలం సాతులూరులో జీఎస్టీ సంస్కరణల అవగాహనా కార్యక్రమంలో పాల్గొని జీఎస్టీ రాయితీ ప్రయోజనాలపై తొలిసారి కొన్న డ్రోన్ ను ఆవిష్కరించి.. ట్రాక్టర్ నడిపిన ప్రత్తిపాటి.

పట్టణంలో నిర్వహించిన జీఎస్టీ ఉత్సవ్ లోపాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్):** జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలు ప్రజలకు అంది, వారు సంతోషంగా ఉన్నప్పుడే పాలకుల నిర్ణయాలకు సార్థకత చేకూరుతుందని, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక సదాశయంతో అమలుచేస్తున్న జీఎస్టీ శ్లాబుల తగ్గింపును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం ఆయన పట్టణంలోని మెయిర్ రోడ్ లో కొట్ల బజార్ లో నిర్వహించిన జీఎస్టీ ఉత్సవ్ లో పాల్గొన్నారు. స్వయంగా పలు దుకాణాలకు వెళ్లిన ప్రత్తిపాటి, జీఎస్టీ శ్లాబుల తగ్గింపుపై వ్యాపారులతో మాట్లాడి, ప్రజలకు సంస్కరణల ఫలాలు అందుతున్నాయా లేదా అనేది తెలుసుకున్నారు. వినియోగదారుల అభిప్రాయాలు తెలుసుకొని, ఏ ఏ వస్తువులపై ఎంత మేర జీఎస్టీ తగ్గిందనే వివరాలు వారికి తెలియచేశారు. అనంతరం నాదెండ్ల మండలం సాతులూరులో వ్యవసాయశాఖ సిబ్బందితో కలిసి జీఎస్టీ రాయితీపై కొన్న డ్రోన్ ను, ట్రాక్టర్ ను ప్రారంభించి, లబ్ధిదారులకు అందచేశారు. తర్వాత గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.

### జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి రూ.15వేల వరకు ఆదా..

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సదుద్దేశంతో అమలు చేస్తున్న జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు ప్రజలకు అందినప్పుడే పాలకుల నిర్ణయాలకు సార్థకత, విలువ ఉంటుందని, ఈ వాస్తవాన్ని వ్యాపార వర్గాలు గ్రహించి ప్రజలకు మేలు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రతి కుటుంబానికి రూ.15వేల వరకు లబ్ధికలిగిందని దాని వల్ల ప్రజలకు ఎనలేని ప్రయోజనం చేకూరిందని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జీఎస్టీ సంస్కరణల వల్ల రాష్ట్ర ఖజానాకు జమ అయ్యే ఆదాయం కంటే ప్రజల సంతోషానికే విలువ ఇచ్చారని, దానిలో భాగంగానే రూ.8వేల కోట్ల ఆదాయాన్ని ప్రజలకే అందించాలని నిర్ణయించారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. పేద, మధ్యతరగతి ప్రయోజనాలకు మేలు కలిగించాలనే ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో జీఎస్టీ శ్లాబులు కుదించినట్టు ప్రత్తిపాటి తెలిపారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని చెప్పడానికి ప్రజలకు కలుగుతున్న మేలు, వారు పొందుతున్న లబ్ధే నిదర్శనమన్నారు.

### జీఎస్టీ ఫలితాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

వ్యాపార, వాణిజ్య వర్గాలు జీఎస్టీ సంస్కరణలపై విధిగా ప్రజలకు అవగాహన కల్పించాలని, అప్పుడే వారికి కలిగే లబి ఏమటనేది ప్రజలు గ్రహిస్తారని చెప్పారు. అందరికీ అర్థమయ్యేలా వస్తువుల వారీగా తగ్గింపు వివరాలను విధిగా దుకాణాల లోపల, బయటా ప్రదర్శించాలని ప్రత్తిపాటి సూచించారు. తమకు లబ్ధి కలుగుతుందని తెలిసినప్పుడే ప్రజలు కొనుగోళ్లపై ఆసక్తి చూపుతారన్నారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు వ్యాపార వర్గాలు, ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ జీఎస్టీ సంస్కరణలపై వారిని చైతన్యం చేసి జీఎస్టీ ఉత్సవ్ ను జయప్రదం చేయాలని ప్రత్తిపాటి ఆదేశించారు. పండుగ వేళల్లో ప్రజలు అమితంగా కొనుగోళ్లకు ఇష్టపడతారని, రాయితీలు, ప్రోత్సాహకాలు వారికి వివరించి, రాష్ట్ర ఆదాయ పెంపులో అధికారులతో పాటు, వ్యాపారులు భాగస్వాములు కావాలని ప్రత్తిపాటి సూచించారు. పట్టణంలో జరిగిన జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమానంతరం ప్రత్తిపాటి నేరుగా కొన్ని వస్త్ర, ఫ్యాన్సీ, స్టేషనరీ దుకాణాలకు వెళ్లి జీఎస్టీ శ్లాబుల తగ్గింపుపై వ్యాపారులు, వినియోగదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా నాదెండ్ల మండలం సాతులూరులో పర్యటించిన ప్రత్తిపాటి.. పింఛన్లు అందించిన అనంతరం అధికారులు ఏర్పాటుచేసిన జీఎస్టీ ఉత్సవ్ అవగాహనా కార్యక్రమంలోఆయన మాట్లాడారు. జీఎస్టీ శ్లాబుల కుదింపువల్ల నిత్యావసర వస్తువులు, డ్రోన్లపై 13శాతం, డ్రిప్, స్ప్రింక్లర్లపై 7శాతం, వ్యవసాయ పరికరాలపై 7 శాతం, ట్రాక్టర్ టైర్లు, విడిభాగాలపై 13శాతం,ఆక్వా కల్చర్ కు, పాల సంబంధిత ఉత్పత్తులపై 7శాతం రాయితీ లభిస్తోందన్నారు. ఏసీలు, ఫ్రిడ్జ్ లు వంటి ఎలక్ట్రానిక్స్ వస్తువులపై భారీ తగ్గింపులు ఇసప్పున్నారని ఈ అవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. జీఎస్టీ ప్రయోజనాల లబ్ధి, ప్రభుత్వ రాయితీలతో కొనుగోలు చేసిన డ్రోన్ ను ఆవిష్కరించిన ప్రత్తిపాటి.. వ్యవసాయ అధికారులతో కలిసి స్వయంగా లబ్ధిదారుకు అందించారు. అనంతరం జీఎస్టీ రాయితీపై గ్రామ రైతు తొలిసారి కొన్న ట్రాక్టర్ ను స్వయంగా నడిపిన ప్రత్తిపాటి, గ్రామస్తుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం గ్రామస్తులు. కూటమిపార్టీల నాయకులతో కలిసి ప్రత్తిపాటి స్వర్గీయ కోడెల శివప్రసాదరావు విగ్రహవిష్కరణకు శంఖుస్థాపన చేశారు. ఆటో డ్రైవర్లు సేవ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం ప్రత్తిపాటి పుల్లారావు చేశారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యానారాయణ, రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, యడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరరెడ్డి, జిల్లా అగ్రికల్చర్ డి.ఏ.వో జగ్గారావు, ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, అధికారులు శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, తెలుగు మహిళ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెరాలసిస్ వచ్చిన వారీకి 10000 వేలు ఇచ్చిన ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని 25 వ బూత్ పరిధిలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంతి నారా చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా ఉదయం 7 గంటలకే ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణి వృద్ధులకు 4000 వేలరూపాయలు మూగవారికి 6000 వేల రూపాయలు పంపిణీ చేశారు. పెరాలసిస్ వచ్చిన వారు 10000 వేలరూపాయలు ఇంటికి పరిమితమైన వారికి 15వేల రూపాయలు కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్రబీసీ నాయకులు ముత్తలూరి మల్లికార్జున చారి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 02-10-2025

# వైభవంగా బోగోలు వారి పెళ్లి సందడి

వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

క్రిష్ణగిరి అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్): మండల పరిధిలోని టి.గోకులపాడు గ్రామానికి చెందిన బోగోలు లక్ష్మీదేవి సోమశేఖర్ రెడ్డి (శ్రీనివాసరెడ్డి) దంపతుల ఏకైక కుమారుడు బి.పవన్ కుమార్ రెడ్డి, హిమరెడ్డి ల వివాహం కర్నూలు నగరంలోని పుష్ప రాజ్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ నాయకులు శ్రీనివాసరెడ్డి లక్ష్మీదేవి దంపతుల కుమారుడు పవన్ కుమార్ రెడ్డి వివాహం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం చింతకొమ్మదిన్నె గ్రామానికి చెందిన ఎం.శ్రీదేవి ఎం.నారాయణరెడ్డి దంపతుల కుమార్తె హిమరెడ్డి తో ఇరు కుటుంబాలతోపాటు బంధుమిత్రుల మధ్య వేద పండితులు మంత్రోచ్చారణలు జపిస్తూ వివాహ మహోత్సవం జరిపించారు. ఈ వివాహ వేడుకలకు కోట్ల హరి చక్రపాణి రెడ్డి, కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోట్ల రాఘవేంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కంగాటి శ్రీ దేవమ్మ , ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షులు ఎస్ వి. మోహన్ రెడ్డి సతీమణి విజయ మనోహరి, పత్తికొండ వైసీపీ నాయకులు రామచంద్ర రెడ్డి నాగరత్నమ్మ దంపతులు ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణ%శీ% న్యాయమూర్తి దేవేంద్ర రెడ్డి,ఆళ్లగడ్డ ఇరిగెల ప్రతాప్ రెడ్డి, తెర్నేకల్ సురేంద్ర రెడ్డి, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్ రెడ్డి, వెల్దుర్తి మండల టిడిపి అధ్యక్షులు టి బలరాం గౌడ్ తోపాటు పలువురు రాజకీయ నాయకులు, అధికారులు తదితరులు హాజరై నూతన వధూవరులు బి.పవన్ కుమార్ రెడ్డి హిమారెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. మా ఆహ్వానాన్ని మన్నించి వారి విలువైన సమయాన్ని మా కుమారుడి వివాహ వేడుకలకు కేటాయించి నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి బోగోలు లక్ష్మీదేవి సోమశేఖర్ రెడ్డి (శ్రీనివాసరెడ్డి) కృతజ్ఞతలు తెలిపారు.



# కార్మిక సమస్యలు పరిష్కరిస్తాం వారికి జీతాలు పెంచేలా చూస్తాం దేవాదాయశాఖ మంత్రి ఆనంనారాయణరెడ్డితెలిపారు



శ్రీశైల దేవస్థానంలో. పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకుజీతాలు పెంచాలి.%ఖఙ×% మంత్రికి వినీత్



శ్రీశైలం అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్): శ్రీశైలం భ్రమరాంబమల్లికార్జునఅతిథిగృహం నందు.దేవాదాయ శాఖ రాష్ట్ర మంత్రి ఆనం నారాయణరెడ్డి మరియు శ్రీశైలం నియోజవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ వారిని కలిసిన, టి యు సి ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం వారిని కలిసి వినతి పత్రం ఇచ్చి అనంతరం వారితో మాట్లాడుతూ శ్రీశైల దేవస్థానంలో కాంట్రాక్టు కింద పనిచేస్తున్న తోటమాలి అనేక రంగాల్లో పనిచేస్తున్న వారికి కనీస వేతన చట్టం అమలుచేసి జీతాలు పెంచాలని. వారికి పిఎఫ్ ఈపీఎఫ్ సక్రమంగా చెల్లించాలని ఆరోగ్య భద్రత పని భద్రత కల్పించాలని శ్రీశైలం దేవస్థానంలో ట్రస్ట్ బోర్డు నెంబర్ గా చెంచు గిరిజన మహిళలకు అవకాశాన్ని కల్పించాలని చదువుకున్న చెంచు గిరిజన యువతి యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనిఎప్పటినుంచో చెంచులు స్వామి అమ్మవార్ల పల్లకి సేవలో.పాల్గొంటున్నారని.పల్లకి సేవలో చెంచు గిరిజన యువతి యువకులకు. ప్రాధాన్యత కల్పించాలని.చిరు వ్యాపారాలు చేసుకునేందుకు వారికి స్థలాలు కేటాయించాలని. దేవస్థానం పరిధిలో ఉన్నటువంటి చెంచు గిరిజన గుడాలకు త్రాగటానికి మంచినీళ్లు వైద్య సదుపాయాన్ని. అందించాలని. గిరిజన అభివృద్ధి కోసం దేవస్థానం కొన్ని నిధులను కేటాయించాలని వారిని కోరగా స్పందించిన మంత్రి ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు వారితోపాటు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ్ కుమారి.కలిసిన వారిలో ఉన్నారు,శ్రీ భ్రమరాంబ మల్లికార్జున తోటమాలి లేబర్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, గోపాల్ నాయక్, నాగరాజు, లింగం, మల్లేష్. కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం బాబు ,మల్లికార్జున, బయన్న, వీరన్న , మల్లికార్జున,లింగమయ్య పోతన్న తదితరులుపాల్గొన్నారు

# నల్ల రిబ్బన్లు ధరించి పెన్షన్లు పంపిణీ

కొయ్యూరు, అల్లూరి జిల్లా అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్): తమ సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ సచివాలయ సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి పెన్షన్లు పంపిణీ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ గత నెలలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ జేఏసీ రాష్ట్ర సంఘం పిలుపు మేర సచివాలయ సిబ్బంది మండల, జిల్లా స్థాయి అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఉద్యోగులమైన తమతో వాలంటీర్లు చేసే పనులను చేయించడం ఎంతవరకు సబబు అని సచివాలయ సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఇంటింటికి తిరిగి డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ గాని, మరే ఇతర సర్వేసులైన ఇంటింటికి వెళ్లే విధులు తమకు అప్పగించవద్దని ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి సానుకూల స్పందన లేకపోవడం బాధాకర విషయమని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్ర జేఏసీ పిలుపుమేర తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులకు అందజేసే పెన్షన్ సొమ్మును గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులందరూ తీసుకున్న తర్వాత అధికారిక వాట్సాప్ గ్రూపు నుండి వైదొలగినట్లు తెలిపారు. అయితే తమ విధులకు ఏ విధమైన ఆటంకం లేకుండా నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. తమ సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం చొరవ చూపకపోవటాన్ని నిరసిస్తూ నేడు పెన్షన్లను నల్ల రిబ్బన్లు ధరించి పంపిణీ చేయడం జరిగిందని ఆ సంఘం మండల నేతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే పనులు అప్పగించకుండ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.



# దసరామహోత్సవాలసందర్భంగా.శ్రీ స్వామి సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్లకు.రాష్ట ప్రభుత్వంతరుపున పట్టువస్త్రాలు సమర్పించిన దేవాలయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి సమర్పణ





శ్రీశైలం అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్): శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్లకురాష్ట ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట దేవదాయ శాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి,శ్రీశైల శాసనసభ సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి , కార్యక్రమంలో స్వామి అమ్మవార్లకు ఈ పట్టు వస్త్రాల సమర్పణలో పాల్గొన్న దేవదాయ శాఖ కార్యదర్శి డా.హరిజవహర్ లాల్ , జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా, నంద్యాల జిల్లాఎస్.పి సునీల్ షెరాన్ , శ్రీశైల దేవస్థానంచైర్మన్ గా నియమితులైన రమేష్ నాయుడు మరియుకార్యనిర్వహణ అధికారి యం. శ్రీనివాస రావు పాల్గొన్నారు

# శ్రీశైలానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనలో భాగంగా హెలి ఫ్యాడ్ పరిశీలించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి







శ్రీశైలం. అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్): భారత ప్రధాని మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈనెల శ్రీశైలం పర్యటనలో భాగంగా బుధవారం నాడు శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి పలు శాఖల ప్రభుత్వ అధికారులు సున్నిపెంట హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు సలహాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్డీవో, మండల తాసిల్దార్ శ్రీనివాసరావు, టిడిపి సమన్వయకర్త యుగంధర్ రెడ్డి, మరియు అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో నేడు రామనాసుర వధ




బెల్లంపల్లి అక్టోబర్ 01(అఖండ భూమి న్యూస్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో నేడు దసరా ఉత్సవాల సందర్భంగా హిందూ ఉత్సవ కమిటీ వారు రామ్ లీలా కార్యమాన్ని బెల్లంపల్లి తిలక్ స్టేడియంలో సాయంత్రం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్హెచ్ ఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ...రామ్ లీలా వారు నిర్వహిస్తున్న ఉత్సవానికి వచ్చే ప్రజలందరూ కూడా పోలీస్ వారికి సూచనలు పాటిస్తూ,పోలీస్ వారికి సహాయ సహకారాలు అందించాలని కోరుచున్నామన్నారు.ఈ ఉత్సవానికి ఏఎంసి గుండ హాజరయ్యే ప్రజలందరూ కూడా వారి యొక్క వాహనాలను అనగా బైక్స్,ఆటోస్ కార్లను కాంట ఏరియా వద్ద గల ఆటో స్టాండ్ నందు పార్కింగ్ చేసుకో వలెను.కన్నాల ఫ్లైఓవర్ గుండ వచ్చే బైక్స్,ఆటోస్,కార్లను ఫ్లైఓవర్ దగ్గర ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలోనే పార్క్ చేయవలెను.ఎలాంటి వాహనాలను కూడా మార్కెట్ గుండ లోనికి అనుమతించడం లేదన్నారు. ప్రజలందరూ కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీస్ వారు తెలిపిన పార్కింగ్ స్థలంలోనే పార్కింగ్ చేసుకోవలన్నారు.ప్రజలందరూ జేబు దొంగలను,చైన్ స్నాచర్స్ ను దృష్టిల ఉంచుకొని వారి యొక్క విలువైన వస్తువులను,బంగారు ఆభరణాలను వారి పిల్లలు జాగ్రత్తగా గమనిస్తూ అప్రమత్తంగా ఉండలన్నారు. ఈ కార్యక్రమానికి సుమారుగా 10,000 మంది హాజరవుతున్న ఈ కార్యక్రమానికి జన సమూహం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలందరూ కూడా పోలీసు వారి సూచనలు తప్పక పాటిస్తూ వారి యొక్క విలువైన వస్తువులను,వారి పిల్లలను జాగ్రత్తగా గమనిస్తూ ఈ యొక్క ఉత్సవాల్లో పాల్గొనవలసిందిగా సూచించారు.ఆర్టీసీ బస్సులను కూడా కాల్ టెక్స్ ఫ్లైఓవర్ నుండి కొత్త బస్టాండ్ వరకు వన్ వే ద్వారా మార్కెట్ లోనికి రానివ్వకుండా దారి మళ్ళించడం జరిగిందన్నారు.ఈ విషయాన్ని ప్రజలు గమనించలన్నారు. ప్రజలు ఎవరు కూడా వాహనాలను లోనికి తీసుకురాకుండా పోలీస్ వారు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే వారి యొక్క వాహనం లను పార్క్ చేసి పోలీసు వారికి సహకరించగలరని కోరారు.

**ప్రజలకు ముఖ్య గమనిక**

ఉత్సవ రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం ఉత్సవానికి వచ్చిన ప్రజలు తిరిగి బయటికి వెళ్లడానికి మూడు గేట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ పోలీసు వారి సూచనలను పాటిస్తూ,పోలీస్ వారికి సహకరిస్తూ నెమ్మదిగా బయటకు వెళ్లవలసిందిగా కోరారు.బందోబస్త్ నిమిత్తం సుమారు 100 మంది పోలీస్ సిబ్బందితో బ్యాందొబస్తు ఏర్పాటు చేస్తున్నమన్నారు...

# పెన్షన్ల పంపిణీ తో దసరా పండుగ ముందే వచ్చేసింది



చెరుకుపల్లి అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్): మండల పరిధిలోని ప్రతినెల పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీతో దసరా పండుగ ముందే వచ్చేసింది బుధవారం మండలంలోనీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు మండల స్పెషల్ ఆఫీసర్ ఎం మాధవి చేతుల మీదగా పంపిణీ చేశారు మరియు డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎంపీడీవో షేక్ మెహబూబ్ సుభాని డిప్యూటీ ఎంపీడీవో కే జి ఏ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు

# పింఛన్ల పంపిణీతో లబ్ధిదారులు ఆనందం. టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు.



అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్): ప్రతి నెల పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ తో దసరా పండుగ సందర్భంగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారుల్లో ఆనందం ఉన్నదని టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు తెలిపారు. బుధవారం తుగ్గలి మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో భాగంగా పాల్గొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు యుడు ఇచ్చిన హామీ మేరకు ప్రతినెల 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. 1వ తేదీన ప్రభుత్వ సెలవు అయితే ముందు రోజునే పెన్షన్ను అందజేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని తెలియజేశారు. దీంతో దసరా పండుగ ఒకరోజు ముందుగా వచ్చినట్లు పల్లెల్లో వాతావరణం కనిపించిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంఎల్ఎస్ఎస్ వి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ హనుమంతరావు బిక్షాటన చేస్తూమరణించినవ్యక్తికి అంతిమ నమస్కారానికి ఆర్థికసహాయం



శ్రీశైలం అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్): సున్నిపెంటప్రాజెక్ట్ వైద్యశాలనందుకోటిపల్లి కన్నా ఆచారి 70 సం:భిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తు స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందుమరణించడంతో అంతక్రియలకు,ఎల్ ఎల్ఎస్ ఎస్ ,విచారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఇమ్మడి హనుమంత రావు అంతిమ సంస్కార కార్యక్రమం కొరకు ఆర్థిక సహాయం అందచేశారుఆర్థిక సహకారం డా బీవినయ్ రెడ్డి అందజేయడం జరిగింది పెద్ద మనుషు చాటుకున్న ఈట్రస్ట్ ఫౌండర్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రంలో వైద్యశాల హెడ్ సిస్టర్ విజయలక్ష్మి, వారి సిబ్బంది మరియు ఆర్యవైశ్య సంఘం మహేష్ పాల్గొన్నారు

# నూతన జీఎస్టీ కరపత్రాల పంపిణీ

జీసీసీ మాజీ చైర్మన్ "ఎంవివి ప్రసాద్"



కొయ్యూరు-అల్లూరి జిల్లా అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్): కేంద్ర ప్రభుత్వం అమలుపరిచిన నూతన జీఎస్టీ విధానం వల్ల ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరనుందని జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ పేర్కొన్నారు. నూతన జీఎస్టీతో ప్రజలకు, వ్యాపారస్తులకు చేకూరే మేలు, పొందే లబ్ధిని వివరిస్తూ మండల కేంద్రం రాజేంద్రపాలెం లో కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గతంలో జీఎస్టి నాలుగు రకాలుగా ఉండేదని ఇప్పుడు కేవలం రెండు స్లాబులు మాత్రమే అమలవుతుండటం వల్ల ప్రతి ఒక్కరికి డబ్బు ఆదా అవుతుందన్నారు. సుమారు 7 వేల రకాల వస్తువులపై జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని తెలిపారు. దసరా కానుకగా ఎన్డీఏ ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాలకు పన్నులు తగ్గించి సూపర్ గిఫ్ట్ అందజేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు రాజేంద్రపాలెం సర్పంచులు బాలరాజు, సింహాచలం టిడిపి మండల అధ్యక్షుడు చంద్రరావు, బిజెపి నేత చిన్న, మాజీ సర్పంచ్ రాజు, బాచి తదితర పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి టి ఆర్ పి లో చేరికలు...



తుర్కపల్లి అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు బుధవారంనాడు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టి ఆర్ పి వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పార్టీ కండువాలు మెడలో కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి రాజ్యాధికారానికి దూరంగా ఉన్న వర్గాలకు అధికారం సాధించడం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పార్టీలో కొత్తగా చేరని నాయకులు ప్రజల్లోకి వెళ్లి పార్టీ భావాజాలాన్ని వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాపురం గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వాహనాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన సిబ్బంది





బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 01 (అఖండ భూమి న్యూస్): నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మున్సిపల్ కేంద్రంలో గురువారం నాడు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మహార్నవమి సందర్భంగా మున్సిపల్ వాహనాలకు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణంలో వివిధ వార్డులలో రోజు చెత్త సేకరించే వాహనాలకు మహార్నవమిసందర్భంగా నంది గుడి వద్ద పూజా కార్యక్రమం నిర్వహించి గుమ్మడికాయతో మహాబలి చేయడం జరిగింది. పూజారులు వాహనాలకు పూజ నిర్వహించి డ్రైవర్లకు ఆశీర్వదించారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది పనితీరుని అభినందించారు పట్టణ కేంద్రంలో ప్రజల సేవకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని గ్రామస్తులు పండుగ సందర్భంగా ఎప్పుడు చల్లగా ఉండాలని ప్రజల సేవకి ఇలాగానే ఉండాలని దీవెన ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సున్నపు ఓంకార్. డ్రైవరు వికాస్ మధు విజయ్ మల్లేష్ కిషన్ రాజన్న జవాన్ రాజన్న తదితరులు పాల్గొన్నారు

## పొన్నం నివాసంలో బీసీ కీలక నేతల భేటీ....



**హైదరాబాద్ అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని మంత్రుల నివాసంలోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో రాష్ట్రానికి చెందిన బిసి కీలక నేతల సమావేశం మంగళవారం రాత్రి జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారులు కే కేశవరావు, సీనియర్ నాయకులు వి హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఈర్లపల్లి శంకరయ్య, మినరల్స్ కార్పొరేషన్ చైర్మన్ వీరవత్రి అనిల్ లు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎన్నికలలో అనుసరించిన వ్యూహాలు, తదితర అంశాలపై చర్చలు చేశారు. న్యాయపరమైన అంశాలలో రిజర్వేషన్ పై ఎలా ముందుకు వెళ్లాలో చర్చించారు. 8 నాడు కోర్టులో రిజర్వేషన్ల అంశంపై గేలిచి తీరుతామన్న ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడు తరహాలో ఇక్కడ రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని అన్నారు. తమిళనాడులో ఇటీవల కోర్టు తీర్పు గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులు మూడు నెలలకు మించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసుకోవచ్చు అని ఉందని చెప్పారు. కోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణలో కూడా రిజర్వేషన్లు అమలు అవుతాయన్న భీమను వ్యక్తం చేశారు.....

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**మోటకొండూర్ అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, మోట కొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోల్ల సిద్ధులు పితృమూర్తి బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బిక్షపతి వివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు, అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయిన కార్తీక్, ఉపాధ్యక్షులు కొల్లూరి సంజీవ, కార్యదర్శి బోల్ల వెంకటేష్, మాజీ సర్పంచ్ మారబోయిన బాల సిద్ధులు, నాయకులు పేరబోయిన కృష్ణ, మారబోయిన శ్రీనివాస్, బోల్ల శ్రీనివాస్, మారబోయిన భాస్కర్, పేరబోయిన సురేష్, మారబోయిన రాజు, బోల్ల ప్రసాద్, పేరబోయిన రాజు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## భువనగిరిలో అంబరాన్ని అంటిన బత్తుల బతుకమ్మ సంబరాలు



**భువనగిరి అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** మహిళలకు అత్యంత ఇష్టమైన సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు ఆకాశాన్ని అంటాయి. మహిళల బంధుత్వానికి ప్రత్యేకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను సాంప్రదాయబద్ధంగా బతుకమ్మపై ఏర్పాటు చేసి, ఆటపాటలతో పోటీపడుతూ, కోలాటాలు, దాండియా, అమ్మవారికి ఇష్టమైన బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. తమ శక్తి మేరకు ఆటలు ఆడుతూ పోయిరా మా అమ్మ, పోయిరా అంటూ గౌరమ్మ పై పాడిన పాట విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ బంగారక్క స్వామి, తాజా మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు సబితా గోపాల్, మహిళలు పావని, విజయలక్ష్మి, మొగ్గ లక్ష్మి, అనిత, శ్రీనివాస్, నాయకులు రాజు, సురేష్, సరస్వతి, రేణుక, ఏ ప్రసాద్, శ్రావణ్, రవి, లక్ష్మి, చంద్రిక, జయమ్మ, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## జడ్పిటిసి అభ్యర్థులపై మంత్రులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దశ దిశా నిర్దేశం....



**హైదరాబాద్ అక్టోబర్ 1. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న జడ్పిటిసి ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ ఐదు నాటికి జడ్పిటిసి అభ్యర్థుల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. జడ్పిటిసి స్థానం నుండి ముగ్గురి పేర్లను ప్రతిపాదించాలని సూచించారు. అక్టోబర్ ఐదు లకు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు అభ్యర్థుల జాబితా అందజేయాలని ఈ సందర్భంగా ఆయన మంత్రులకు స్పష్టమైన సూచన చేశారు....

## వెల్దుర్తి పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజ









**వెల్దుర్తి అక్టోబర్ 01 అఖండ భూమి న్యూస్) :** మండల కేంద్రమైన వెల్దుర్తి లోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై అశోక్ ట్రయినింగ్ విద్యశ్రీ ల నెత్రుత్వంలో ఆయుధ ఘనంగా నిర్వహించడం జరిగింది. పూజా కార్యక్రమం లో దుర్గమ్మ అమ్మవారి కి ఆయుధాలకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్టేషన్ ఆవరణం అంతా మంత్రోచ్చారణ పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో నెగటివ్ ఎనర్జీ పోయినట్లు విశ్వసించడం జరిగింది. అనంతరం వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో రైటర్ రాముడు ఏ ఎస్ ఐ బాలకృష్ణ శ్రీనివాసులు రమేష్ ప్రసాద్ సాకీర్ శారదా గీత సిఐ కార్యాలయం సిబ్బంది మధు ఈశ్వర్ శరత్ సిద్దు లక్ష్మి నారాయణ జనార్దన్ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వృద్ధికి బీటలు రెండేండ్ల కనిష్ఠానికి జీడీపీ పతనం

### జూలై-సెప్టెంబర్‌లో 5.4 శాతమే
### తయారీ, గనుల రంగాలు పేలవం
### వినిమయ శక్తి బలహీనం




దేశ ఆర్థిక వృద్ధిరేటు దాదాపు రెండేండ్ల కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం విడుదలైన జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌వో) వివరాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో జీడీపీ 5.4 శాతానికే పరిమితమైంది. 2022-23 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 4.3 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లో వృద్ధి గణాంకాలుండటం ఇప్పుడే. కాగా, తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో ఇది 6.7 శాతంగా ఉంటే.. గత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.1 శాతంగా ఉండటం గమనార్హం. దీంతో కాలం గడుస్తున్నకొద్దీ వృద్ధిరేటు అంతకంతకూ పడిపోతున్న సంకేతాలే కనిపిస్తున్నాయి.

**తయారీ, గనులు నిరాశాజనకం..**

తయారీ, గనుల రంగాల పనితీరు నిరాశాజనకంగా ఉన్నట్టు తాజా గణాంకాల్లో తేలింది. తయారీ రంగ కార్యకలాపాలు 2.2 శాతానికి, గనుల రంగంలో ఉత్పాదకతైతే 0.01 శాతానికి క్షీణించాయి. ఏడాది క్రితం ఇవి వరుసగా 14.3 శాతంగా, 11.1 శాతంగా ఉండటం విశేషం. రియల్టీ తదితర రంగాల్లో వృద్ధి పెరిగినా అది స్వల్పమే. ఇక వినియోగదారుల కొనుగోలు శక్తి సైతం పడిపోయినట్టు స్పష్టమవుతున్నది. ఈ ఏప్రిల్-జూన్‌లో 7.4 శాతంగా ఉంటే, జూలై-సెప్టెంబర్‌లో 6 శాతంగానే ఉన్నది. దేశ జీడీపీ బలంగా ఉండాలంటే మార్కెట్‌లో డిమాండ్ ముఖ్యం. కానీ వినిమయ శక్తి తగ్గిపోతే డిమాండ్ కూడా ఉండదు.

**బేస్ ఇయర్ మార్పు!**

జీడీపీ కంప్యూటేషన్ కోసం బేస్ ఇయర్‌ను 2022-23కు మార్చాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు యోచిస్తున్నది. అంతా కుదిరితే 2026 ఫిబ్రవరి నుంచి ఇది అమల్లోకి రావచ్చుంటున్నారు. బేస్ ఇయర్ మారితేనే దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి సంబంధించి కచ్చితమైన సమాచారం వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. కాగా, ప్రస్తుతం 2011-12 బేస్ ఇయర్‌గా ఉన్నది. ఈ సంవత్సరంలోని ధరల ఆధారంగానే వృద్ధిరేటును లెక్కిస్తున్నారు. గతంలో ఇది 2004-05గా ఉండేది. ఇదిలావుంటే వచ్చే జనవరి నుంచి నెలనెలా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే అంచనాలుంటాయని కేంద్ర గణాంకాలు, ప్రణాళిక అమలు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్ తెలిపారు. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికిగాను అక్టోబర్ నెల ముగిసే నాటికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక లోటు పూర్తి ఏడాదికాల లక్ష్యంలో 46.5 శాతంగా నమోదైంది. ప్రభుత్వ ఆదాయ-వ్యయాల మధ్య వ్యత్యాసాన్నే ఆర్థిక లోటుగా పరిగణిస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దీన్ని రూ.16,13,312 కోట్లకు కట్టడి చేయాలని మోదీ సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నది. అయితే తొలి ఏడు నెలల్లో రూ.7,50,824 కోట్లకు వచ్చింది. రెండో త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధిరేటు 5.4 శాతానికి క్షీణించడం అసంతృప్తికరమే. అయినప్పటికీ మొత్తం ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 6.5 శాతం లక్ష్య సాధనకు వచ్చిన ముప్పేమీ లేదు. వీ అనంత నాగేశ్వరన్, కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు జూలై-సెప్టెంబర్‌లో జీడీపీ వృద్ధిరేటు ఊహించినదానికంటే బాగా తగ్గిపోయింది. కీలక రంగాల్లో నిస్తేజం కనిపించింది. తయారీ, గనుల రంగాల్లో ఉత్పాదకత రేటు మరీ దారుణంగా నమోదైంది.

**అదితి నాయర్, ఐసీఆర్ఏ ప్రధాన ఆర్థికవేత్త**

**మెప్పించని మౌలికం**

బొగ్గు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తుల రంగాల్లో ఉమ్మడి వృద్ధిరేటు ఈ ఏడాది అక్టోబర్ నెలలో క్షీణించింది. 3.1 శాతంగానే ఉన్నట్టు తాజా అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో ఈ 8 కీలక రంగాల ఉత్పాదకతలో వృద్ధిరేటు 12.7 శాతంగా నమోదు కావడం గమనార్హం. ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి క్షీణించినట్టు స్పష్టమైంది. కాగా, ఈ ఏప్రిల్-అక్టోబర్ మధ్య ఈ రంగాల వృద్ధిరేటు 4.1 శాతం వద్దే ఆగిపోయింది. నిరుడు ఇదే వ్యవధిలో 8.8 శాతంగా ఉన్నది. దేశ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఈ 8 రంగాల వాటా 40.27 శాతంగా ఉండగా, వీటి పనితీరు ఐఐపీని గట్టిగానే ప్రభావితం చేస్తుంది.

## ఉబర్ క్యాబ్‌లలో ప్రయాణం మరింత చౌక మెంబర్‌షిప్‌తో ప్రయోజనాలెన్నో..!




ప్రముఖ క్యాబ్ సర్వీసు సంస్థ ఉబర్ కు దేశంలో మంచి ఆదరణ ఉంది. దీని ద్వారా పలు నగరాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయి. వివిధ పనులపై నగరానికి వచ్చే వారితో పాటు స్థానికులు కూడా ఈ సేవలను వినియోగించుకుంటున్నారు. వేగంగా, సురక్షితం ప్రయాణం చేయాలనుకునే వారికి ఉబర్ క్యాబ్ ఎంతో బాగుంటుంది. ఉబర్ యాప్ లో మీరు ఉన్న ప్రదేశం, మీరు వెళ్లాల్సిన చోటును నమోదు చేస్తే చాలు. నిమిషాల్లో క్యాబ్ మీ ముందు ఉంటుంది. చార్జీల వివరాలు, డ్రైవర్ సమాచారం అంతా తెలుస్తుంది. బేరం ఆడాల్సిన పనిలేకుండా చాలా తొందరగా గమ్యస్థానానికి చేరుకోవచ్చు. ఈ నేపథ్యంలో ఉబర్ తన ప్రయాణికులకు మరిన్ని ప్రయోజనాలు కల్పించడానికి ఉబర్ వన్ అనే మెంబర్ షిప్ ప్రోగ్రామ్ ను ప్రవేశపెట్టింది. ఉబర్ కంపెనీ తన మెంబర్ షిప్ ప్రోగ్రామ్ అయిన ఉబర్ వన్ ను దేశంలో ఇటీవల ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా మిలియన్ల మంది రైడర్లకు పొదుపు ప్రయోజనాలు కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం. మెంబర్ షిప్ లో భాగంగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. నెలకు రూ.149 లేదా ఏడాదికి రూ.1499 చెల్లించి వీటిని తీసుకోవచ్చు. ఉబర్ వన్ మెంబర్ షిప్ తీసుకున్నవారు ఆ సంస్థ క్రెడిట్స్ కు అనుమతి పొందుతారు. ఒక ట్రిప్పుకు గరిష్టంగా రూ.150 వరకూ అందుతుంది. దీనితో పాటు జొమాటో గోల్డ్ కు మూడు నెలల కాంప్లిమెంటరీ సభ్యత్వం లభిస్తుంది. తరచూ ప్రయాణాలు చేసే వారికి, ఫుడ్ డెలివరీ సేవలను ఎక్కువగా ఉపయోగించుకునే వారికి ఈ ఆఫర్ చాలా ఉపయోగంగా ఉంటుంది. ఉబర్ గో, ప్రీమియర్, ఎక్స్ ఎల్, రిజర్వ్, ఆటో, మోటో, ఇంటర్ సిటీ, రెంటల్, షటిల్ తదితర అన్ని రైడ్ ల ఎంపికలు మెంబర్ షిప్ ప్రోగ్రామ్ లో అందుబాటులో ఉంటాయి. ఉబర్ వన్ మెంబర్ షిప్ తో కస్టమర్లకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఫోర్, త్రీ, టూ వీలర్ రైడ్ లపై పదిశాతం వరకూ తగ్గింపు లభిస్తుంది. అలాగే మీకు ప్రాధాన్యం కలిగిన కస్టమర్ గుర్తింపు లభిస్తుంది. అత్యధిక రైటింగ్ ఉన్న డ్రైవర్లు అందుబాటులోకి వస్తారు. ఎలాంటి ఆందోళన లేకుండా సురక్షితంగా ప్రయాణం చేయడంతో పాటు ఖర్చులను పొదుపు చేసుకునే అవకాశం లభిస్తుంది. ఇది మన దేశంలో కొత్తగా ప్రారంభించినప్పటికీ కెనడా, అమెరికాలో ఇప్పటికే అమల్లో ఉంది. దేశంలో రైడ్ హెయిలింగ్ సర్వీస్ కు క్రమంగా ఆదరణ పెరుగుతోంది. ఈ రంగంలో ఉన్న ఉబర్, ర్యాపిడో తదితర సంస్థల మధ్య పోటీ పెరుగుతోంది. దీంతో ఉబర్ తమ కస్టమర్లకు అనేక ప్రయోజనాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటోంది. సురక్షిత ప్రయాణం, భద్రత అందించేందుకు ఫీచర్లను తీసుకువచ్చింది. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా ఎస్ వోఎస్ ఇంటిగ్రేషన్, పిలియన్ రైడర్ల కోసం హెల్మెట్ సెల్ఫీ, మహిళా డ్రైవర్ల కోసం మహిళా రైడర్ ఫీచర్లు ప్రవేశపెట్టింది.

## కొన్ని గంటల్లో 73 వేల కోట్లు రాబట్టి రికార్డు సృష్టించిన గౌతమ్ ఆదానీ

బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం, గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ %వి%75.5 బిలియన్లకు చేరుకుంది. ఈ పెరుగుదల తర్వాత,గౌతమ్ అదానీ మరోసారి ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్‌లలోకి వచ్చారు. ఒక వైపు, శుక్రవారం ఎలోన్ మస్క్, జెఫ్ బెజోస్, లారీ ఎలిసన్, మైఖేల్ డెల్ సంపదలో క్షీణత కనిపించింది. మరోవైపు అమెరికాలో కొనసాగుతున్న అక్రమాస్తుల మధ్య గౌతమ్ అదానీ బిలియనీర్ల ప్రపంచంలో కలకలం సృష్టించాడు. శుక్రవారం అదానీ గ్రూప్ కంపెనీల షేర్లలో పెరుగుదల కారణంగా, గౌతమ్ అదానీ సంపద రూ.73 వేల కోట్లు రాబట్టారు. ఆ తర్వాత అతను మరోసారి ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్ల జాబితాలోకి వచ్చాడు. గౌతమ్ అదానీ సంపదలో ఎంత పెరుగుదల కనిపించిందో చూద్దాం.

**గౌతమ్ అదానీ నికర విలువలో పెరుగుదల:** బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం.. గౌతమ్ అదానీ సంపద ప్రపంచంలోని 500 బిలియనీర్లలో అత్యధికంగా పెరిగింది. డేటా ప్రకారం.. గౌతమ్ అదానీ సంపదలో 8.64 బిలియన్ డాలర్లు పెరిగాయి. అంటే గౌతమ్ అదానీ నికర విలువ రూ.73 వేల కోట్లకు పైగా పెరిగింది. గత కొన్ని రోజులుగా అతని నికర విలువలో భారీ క్షీణత ఉంది. నవంబర్ 21 నుండి నవంబర్ 28 వరకు గౌతమ్ అదానీ నికర విలువలో %వి% 18.7 బిలియన్ల క్షీణత ఉంది. నవంబర్ 28న గౌతమ్ అదానీ నికర విలువ 66.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం, గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ %వి%75.5 బిలియన్లకు చేరుకుంది. ఈ పెరుగుదల తర్వాత,గౌతమ్ అదానీ మరోసారి ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్‌లలోకి వచ్చారు. అయితే, ప్రస్తుత సంవత్సరంలో అతని సంపద 8.83 బిలియన్ డాలర్లు క్షీణించింది. నవంబర్ 6న గౌతమ్ అదానీ నికర విలువ 97.2 బిలియన్ డాలర్లు. ఇందులో ఇప్పటి వరకు 21.7 బిలియన్ డాలర్ల క్షీణత కనిపించింది. జూన్ 3న గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ 122 బిలియన్ డాలర్లు. ఇందులో ఇప్పటి వరకు 46.5 బిలియన్ డాలర్ల క్షీణత కనిపించింది.

**సంపద ఎందుకు పెరిగింది?**



అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన 11 కంపెనీల్లో 9 కంపెనీల షేర్లు శుక్రవారం వృద్ధిని నమోదు చేశాయి. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ వాటా 21.72 శాతం అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 15.56 శాతం, అంబుజా సిమెంట్స్ 3.73 శాతం, అదానీ పోర్ట్స్ 1.94 అదానీ, ఏసీసీ 1.59 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 1.03 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.02 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.02 శాతం. 0.05 శాతం పెరిగింది. అయితే, అదానీ పవర్ షేర్లు 1.01 శాతం క్షీణించగా, సంఘీ ఇండస్ట్రీస్ షేర్లు 0.45 శాతం క్షీణించాయి. ఇక బిఎస్ఇ సెన్సెక్స్ 759.05 పాయింట్ల లాభంతో 79,802.79 వద్ద, ఎన్ఎస్ఇ నిఫ్టీ 216.95 పాయింట్ల లాభంతో 24,131 వద్ద ముగిసింది.

## తగ్గినట్లే తగ్గి మళ్లీ పరుగులు పెడుతున్న బంగారం, వెండి ధరలు..!



24 క్యారెట్ల బంగారాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. స్వచ్ఛమైన బంగారం లేదా 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దానిలో ఏ ఇతర లోహాన్ని కలపరు. 24 క్యారెట్ల బంగారాన్ని బంగారు నాణేలు, కడ్డీల తయారీకి ఉపయోగిస్తారు. బంగారం కోసం. బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి.. మళ్లీ పరుగులు పెడుతున్నాయి. గత నాలుదైదు రోజులుగా తగ్గుముఖం పడుతున్న పసిడి ధరలు.. మళ్లీ ఎగబాకుతున్నాయి. ఒక రోజు తగ్గితే మరో పెరుగుతున్నాయి. ధరలు ఎంత పెరిగినా బంగారం షాపులు మహిళలతో కిటకిటలాడుతుంటాయి. పెళ్లిళ్లు, ఇతర శుభ కార్యక్రమాలలో కొనుగోలుదారులతో షాపులు బిజీగా ఉంటాయి. తాజాగా నవంబర్ 30న దేశంలో బంగారం, వెండి ధరలు పెరిగాయి. దేశీయంగా పరిశీలిస్తే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,120 ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. ఇక బంగారం బాటలో వెండి పయనిస్తోంది. వెండి ధర కూడా పెరిగింది. ప్రస్తుతం కిలో సిల్వర్ రేటు రూ.91,600 ఉంది.

**24 క్యారెట్ల బంగారం**

24 క్యారెట్ల బంగారాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. స్వచ్ఛమైన బంగారం లేదా 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దానిలో ఏ ఇతర లోహాన్ని కలపరు. 24 క్యారెట్ల బంగారాన్ని బంగారు నాణేలు, కడ్డీల తయారీకి ఉపయోగిస్తారు. బంగారం కోసం ఇతర విభిన్న స్వచ్ఛతలు ఉన్నాయి. వీటిని 24 క్యారెట్‌లతో పోల్చి కొలుస్తారు.

**22 క్యారెట్ల బంగారం**

ఆభరణాల తయారీకి 22 క్యారెట్ల బంగారం మంచిది. ఇది 22 భాగాలు బంగారం, రెండు భాగాలు వెండి, నికెల్ లేదా ఏదైనా ఇతర లోహం. ఇతర లోహాలను కలపడం ద్వారా బంగారం గట్టిపడుతుంది. అలాగే ఆభరణాలకు అనుకూలంగా ఉంటుంది. 22 క్యారెట్ల బంగారం 91.67 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది.

# 'జూనియర్' మూవీ రివ్యూ




**నటీనటులు: కిరీటి- శ్రీలీల- జెనీలియా- రవిచంద్రన్- రావు రమేష్- అచ్యుత్ కుమార్- హర్ష చెముడు తదితరులు**

**సంగీతం: దేవిశ్రీ ప్రసాద్**

**ఛాయాగ్రహణం: సెంథిల్ కుమార్**

**మాటలు: కళ్యాణ చక్రవర్తి**

**నిర్మాత: సాయి కొర్రపాటి**

**కథ- స్క్రీన్ ప్లే- దర్శకత్వం: రాధాకృష్ణ రెడ్డి**

తెలుగు తెరపైకి మరో కొత్త హీరో వచ్చాడు. తెలుగు మూలాలున్న కర్ణాటక రాజకీయ నేత గాలి జనార్దనరెడ్డి తనయుడైన కిరీటి 'జూనియర్' సినిమాతో ఒకేసారి అటు కన్నడలో.. ఇటు తెలుగులో హీరోగా అరంగేట్రం చేశాడు. ప్రముఖ నిర్మాత సాయి కొర్రపాటి ప్రొడక్షన్లో రాధాకృష్ణారెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించాడు. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.

## కథ:

అభి (కిరీటి).. నడి వయస్సులో ఉన్న తల్లిదండ్రులకు పుట్టిన సంతానం. అతను పుట్టగానే తల్లి చనిపోతుంది. తండ్రి అతణ్ని కళ్లలో పెట్టుకుని పెంచుతాడు. కానీ తండ్రి అతి ప్రేమ కొడుక్కి భారంగా మారుతుంది. తాను కోరుకున్నట్లుగా బాల్యాన్ని గడపలేకపోయిన అభి.. కాలేజీలో సరికొత్తగా జ్ఞాపకాలను పోగేసుకుంటూ జీవితాన్ని ఆస్వాదించాలనుకుంటాడు. ఈ క్రమంలోనే స్ఫూర్తి (శ్రీలీల)తో ప్రేమలో పడతాడు. అభి-స్ఫూర్తి కలిసి ఒక ప్రాజెక్ట్ చేసి.. దాని ద్వార్షానే ఒక సంస్థలో ఉద్యోగాలు సంపాదిస్తారు. కానీ అక్కడ చేరిన మొదటి రోజే సంస్థ యజమాని విజయ (జెనీలియా) ఆగ్రహానికి గురవుతాడు అభి. ఆ కంపెనీని అభి వదిలి వెళ్లిపోవాల్సిన సమయంలోనే అతడికో షాకింగ్ విషయం తెలుస్తుంది.. అదేంటి.. తర్వాత తన జీవితం ఎలా మలుపు తిరిగింది అన్నది మిగతా కథ.

## కథనం-విశ్లేషణ:

ఓ సినిమాపై మంచి బడ్జెట్ పెట్టి ఒక కొత్త హీరోను లాంచ్ చేస్తున్నారు అంటే.. ప్రధానంగా ఫోకస్ చేసేది తన ప్రతిభా పాటవాలను చాటడం మీదే. తెరపై చలాకీగా కనిపించి.. డ్యాన్సులు- ఫైట్లలో నైపుణ్యం చూపించి.. నటనలో నాట్ బ్యాడ్ అనిపిస్తే ఆ సినిమా లక్ష్యం నెరవేరినట్లే. ఇక్కడి వరకు అయితే 'జూనియర్' సక్సెస్ అయినట్లే. మన సినీ కుటుంబాలకు చెందిన కుర్రాడు కాకపోయినా.. కిరీటి చూడగానే నచ్చేస్తాడు. ఎక్కువ బిల్డప్ లేకుండా.. ఏమాత్రం అతి చేయకుండా.. 'జూనియర్'లో అన్ని రకాలుగా తన టాలెంట్స్ చూపించడానికి మంచి ప్రయత్నమే చేశాడు కిరీటి. ఒక కొత్త హీరో నుంచి ఇంత గొప్ప డ్యాన్స్ ఈ మధ్య కాలంలో చూసి ఉండం అంటే అతిశయోక్తి కాదు. ఇక లైవ్ వైర్ లా కదులుతూ అతను చేసిన యాక్షన్ సీక్వెన్సులు కూడా అదిరిపోయాయి. నటన సూపర్ అని చెప్పలేం కానీ.. ఉన్నంతలో అన్ని ఎమోషన్లనూ బాగానే పలికించాడు. కానీ వీటన్నింటికీ ఓ మంచి కథ కూడా తోడై.. సినిమా కూడా ఆసక్తికరంగా సాగి ఉంటే 'జూనియర్' కిరీటికి డ్రీమ్ డెబ్యూ అయ్యేది. కానీ ఆ అంశాల్లో ఈ చిత్రానికి మైనస్ మార్కులే పడతాయి. సాధారణంగా సాగే 'జూనియర్' కథలో కిరీటి మెరుపులే సినిమాకు హైలైట్.'జూనియర్' తీసింది కన్నడ దర్శకుడు. ఈ చిత్రంతో పరిచయం అయింది తెలుగు మూలాలున్న కన్నడ కుర్రాడు. కానీ సినిమా చూస్తుంటే 'కన్నడ' ఫీలింగ్ రవ్వంతైనా కలగదు. కథాకథనాల్లో కమర్షియల్ తెలుగు సినిమాల ఫార్మాట్ నే ఫాలో అయిపోయారు. ఇక్కడ ఒక హీరోను లాంచ్ చేసేటపుడు అతణ్ని హైలైట్ చేస్తూ ఎలా కథను నడిపిస్తారో అలాగే నడిపించారు. మన సినిమాలనే అటు ఇటు తిప్పి కథను వండారు. ఒక ప్రత్యేకమైన లక్షణమున్న కుర్రాడిగా హీరో పరిచయం.. కాలేజీలో ఒక బ్యాచ్ వేసుకుని అల్లరి చేయడం.. కథానాయికతో పరిచయం.. తనతో లవ్ ట్రాక్.. ఇలా తొలి గంటను సరదాగా అలా అలా నడిపించేసి.. ఆ తర్వాత ఒక ట్విస్టుతో కథకు ఎమోషనల్ టచ్ ఇచ్చి.. హీరోకు ఒక సమస్యలో పడేసి.. దాన్ని పరిష్కరించడం మీద ద్వితీయార్ధాన్ని లాగించడం.. ఇలా చాలా తెలుగు సినిమాలను గుర్తు చేసేలా సాగుతుంది 'జూనియర్'. కానీ ఇటు ప్రథమార్ధంలో కాలేజీ ట్రాక్ కానీ.. అటు ద్వితీయార్ధంలో పల్లెటూరి ఎపిసోడ్లు కానీ ఏమంత గొప్పగా అనిపించవు. కామెడీ.. రొమాన్స్.. ఎమోషన్లు.. అన్నీ సాధారణమే. కానీ హీరో మాత్రం ఎక్కడికక్కడ తన టాలెంట్ చూపిస్తుంటాడు. అతనే ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తుంటాడు.అనుకోని పరిస్థితుల్లో దూరమైన తండ్రీ కూతుళ్లను కలపడానికి ఒక కొడుకు చేసే ప్రయత్నమే ఈ సినిమా. 'అత్తారింటికి దారేది'ని గుర్తు చేసే ఈ పాయింట్ చుట్టూ నడిపిన ఎమోషనల్ డ్రామా సరిగా పండలేదు. తండ్రి-కూతురు విడిపోవడానికి దారితీసిన కారణం బలంగా కనిపించదు. కథలో మలుపు కోసం బలవంతంగా వాళ్లను విడదీసినట్లు అనిపిస్తుంది. అందుకే ప్రేక్షకులు ఈ పాయింట్ విషయంలో ఎమోషనల్ అవ్వడానికి అవకాశం లేకపోయింది. వాళ్లు కలవాలని బలంగా కోరుకోనపుడు... కలిసినపుడు భావోద్వేగాలు పండవు. ద్వితీయార్ధంలో 'మహర్షి' సహా పలు చిత్రాలను తలపించేలా సాగే విలేజ్ ఎపిసోడ్లు కూడా అంతంతమాత్రంగా అనిపిస్తాయి. వీటితో పోలిస్తే ప్రథమార్ధంలో కాలేజ్ సీన్లే కొంచెం నయం అనిపిస్తాయి. రొమాంటిక్ ట్రాక్ మాత్రం పూర్తిగా తేలిపోయింది. అది పాటలకు మాత్రమే ఉపయోగపడింది. కథలో కీలక మలుపు దగ్గర 'జూనియర్' ఎంగేజ్ చేస్తుంది. కానీ ఆ ట్విస్టు తర్వాత రొటీన్ ట్రాక్ ఎక్కేస్తుంది. దర్శకుడు ముగింపులో మళ్లీ చిన్న ఎమోషనల్ ట్విస్ట్ ఇచ్చి ప్రేక్షకుల అటెన్షన్ రాబట్టాడు కానీ.. దాని వల్ల సినిమా గ్రాఫ్ అయితే పెరగదు. ఓవరాల్ గా చెప్పాలంటే మేకర్స్ కోరుకున్నట్లు కొత్త హీరో ఇందులో బాగానే హైలైట్ అయ్యాడు కానీ.. సినిమాగా మాత్రం 'జూనియర్'కు బిలో యావరేజ్ మార్కులే పడతాయి.

## నటీనటులు:

కిరీటి మంచి భవిష్యత్తు ఉన్న కుర్రాడే. తొలి సినిమాలో తన టాలెంట్స్ అన్నీ చూపించేశాడు. తనకు జూనియర్ ఎన్టీఆర్ అంటే ఎంత అభిమానమో ప్రమోషన్లలో బలంగా చెప్పిన కిరీటి.. తెర మీద తన ఆరాధ్య నటుడిని గుర్తు చేసేలా అద్భుతమైన డ్యాన్సులతో అలరించాడు. 'వైరల్ వయ్యారి' పాటలో అయితే తారక్ మరో వెర్షన్ ను చూస్తున్నట్లు అనిపిస్తుంది. ఫైట్లలో కూడా అతను చూపించిన చురుకుదనం ఆకట్టుకుంటుంది. కిరీటి నటనలోనూ పాస్ మార్కులే వేయించుకున్నాడు. కొత్తవాడైనా తడబడకుండా నటించాడు.




ఎమోషనల్ సీన్లలో బాగా చేశాడు. శ్రీలీల కేవలం పాటల కోసమే సినిమాలో ఉంది. తన నుంచి ఆశించే అదిరిపోయే డ్యాన్సులతో ఆకట్టుకుంది. ద్వితీయార్ధంలో ఆమె పూర్తిగా అంతర్ధానం అయిపోయింది. 13 ఏళ్ల తర్వాత సౌత్ సినిమాలో రీఎంట్రీ ఇచ్చిన జెనీలియాకు కీలకమైన పాత్రే దక్కింది కానీ.. మూడీగా సాగే ఆ క్యారెక్టర్ ఆమె అభిమానులకు అంతగా రుచించకపోవచ్చు. తన పెర్ఫామెన్స్ జస్ట్ ఓకే అనిపిస్తుందంతే. హీరో తండ్రి పాత్రలో రవిచంద్రన్ ఆకట్టుకున్నాడు. రావు రమేష్ కూడా తన ప్రత్యేకతను చాటుకున్నాడు. విలన్ల పాత్రలు చాలా వీక్. అచ్యుత్ కుమార్.. మరో కొత్త నటుడు సాదాసీదాగా అనిపిస్తారు. హీరో స్నేహితులుగా వైవా హర్ష.. మిగతా ఆర్టిస్టులు పర్వాలేదు.

## సాంకేతిక వర్గం:

'జూనియర్'కు దేవిశ్రీ ప్రసాద్.. సెంథిల్ కుమార్ లాంటి టాప్ టెక్నీషియన్లు పని చేశారు. వాళ్లు సినిమాకు తాము అందించాల్సిన సహకారం అందించారు. దేవిశ్రీ ప్రసాద్ పాటలు మంచి ఊపుతో సాగుతాయి. కిరీటి తన డ్యాన్సింగ్ టాలెంట్ చూపించడానికి అవసరమైన సాంగ్స్ అతను అందించాడు. దేవి నేపథ్య సంగీతం కూడా ఓకే. సెంథిల్ కుమార్ విజువల్స్ బాగున్నాయి. సినిమా కలర్ ఫుల్ గా సాగింది. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. చాలా రిచ్ గా తీశారు. కళ్యాణ చక్రవర్తి మాటలు కొన్ని చోట్ల పేలాయి. దర్శకుడు రాజశేఖర్ రెడ్డి.. డెబ్యూ హీరోను హైలైట్ చేయడం మీద దృష్టిపెట్టాడు. అందులో అతను విజయవంతం అయినా.. కథాకథనాల్లో నిరాశపరిచాడు. తన స్టోరీ సాధారణంగా అనిపిస్తుంది. స్క్రీన్ ప్లే కూడా ఒక టెంప్లేట్లో సాగిపోయింది.

**చివరగా: జూనియర్.. కథ వీకే కానీ కుర్రాడు కేక**

**రేటింగ్- 2.5/5**

# మాహేష్ కారణంగా హృతిక్ రిజెక్ట్ చేశాడా?



రామాయణం ఆధారంగా బాలీవుడ్ లో ప్రతిష్టాత్మకంగా రామాయణ్ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. దంగల్ ఫేమ్ నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ రాముడిగా కనిపించనున్నాడు. సీతమ్మగా సాయి పల్లవి, రావణుడిగా రాకింగ్ స్టార్ యశ్ యాక్ట్ చేస్తున్నారు.మొత్తం రెండు భాగాలుగా తెరకెక్కుతున్న రామాయణ్ ను నిర్మాత నమిత్ మల్హోత్రా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. హీరో యష్ కూడా సినిమా నిర్మాణంలో పాలు పంచుకుంటున్నారు. ఇప్పటికే రామయాణ్ మొదటి భాగం షూటింగ్ పూర్తయినట్లు తెలుస్తోంది. రీసెంట్ గా గ్లింప్స్ ను రిలీజ్ చేయగా.. ఊహించని రెస్పాన్స్ వస్తోంది.వీఎఫ్ ఎక్స్ వర్క్స్ ఓ రేంజ్ లో ఉన్నాయని ప్రశంసలు వచ్చాయి. అయితే ఇప్పుడు రామాయణ్ సినిమా గురించి ఒక ఆసక్తికర వార్త నెట్టింట బాగా వైరలవుతోంది. సినిమాలో ముందు రాముడి పాత్ర కోసం టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబును మేకర్స్ అనుకున్నారట. నితేష్ తివారీ కూడా మొదట మహేష్ కావాలని పట్టుబట్టారట.మహేష్ కు కూడా ఇంట్రెస్ట్ ఉన్నా.. ఆయన రాజమౌళి మూవీతో బిజీ గా ఉండడం వల్ల రామాయణ ప్రాజెక్ట్ ను వదులుకున్నారని ఇప్పుడు ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నారు. అదే సమయంలో మహేష్ ఓకే చెబితే.. తాను రావణుడిగా నటించేందుకు బీ టౌన్ స్టార్ హీరో హృతిక్ రోషన్ సిద్ధమయ్యారని ప్రచారం జరుగుతోంది.కానీ మహేష్ ఓకే చెప్పకపోవడంతో.. హృతిక్ కూడా నో చెప్పారని తెలుస్తోంది. ఇందులో నిజమెంతో మాత్రం తెలియదు. అయితే హృతిక్ నిర్ణయం వృత్తిపరమైన అంశాల నేపథ్యంలో ఉందని కొందరు కామెంట్స్ పెడుతున్నారు. మెయిన్ లీడ్స్ పోషించే ఆయన.. ఇప్పుడు విలన్ రోల్ లో చేయడానికి ఇష్టం లేక చెప్పుంటారని అంటున్నారు.అయితే రీసెంట్ గా.. రణబీర్ ను ఎందుకు రాముడిగా సెలెక్ట్ చేశామో మేకర్స్ వెల్లడించారు. ఆయన ప్రశాంతమైన వ్యక్తిత్వం, నటనా నైపుణ్యం కారణాలుగా చెప్పారు. అలా రాముడి పాత్రకు ఆయన సరిపోతాడనే నమ్మకం ఆధారంగా చిత్రనిర్మాతలు ఎంపిక చేసుకున్నారు. 2026 దీపావళికి తొలి భాగం రిలీజ్ అవ్వనుంది.

# డ్రాగన్ బ్యూటీ.. అగ్గిరాజేసే అందం..!



ఒక్క సినిమా హిట్టు పడితే చాలు సినీ పరిశ్రమలో తమ ఫేట్ మారిపోతుంది. అప్పటిదాకా సినిమాలు చేసినా కూడా ఒక్క హిట్ సినిమా వల్ల డజన్ల కొద్దీ ఛాన్స్ లు వస్తుంటాయి. ఒక్క సినిమా హిట్టు పడితే చాలు సినీ పరిశ్రమలో తమ ఫేట్ మారిపోతుంది. అప్పటిదాకా సినిమాలు చేసినా కూడా ఒక్క హిట్ సినిమా వల్ల డజన్ల కొద్దీ ఛాన్స్ లు వస్తుంటాయి. ప్రస్తుతం ఇలాంటి ఫేజ్ లోనే ఉంది డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఇప్పటికే సినిమాలు చేస్తున్నా కూడా అమ్మడు అంతగా పాపులర్ అవ్వలేదు. తెలుగులో ఆల్రెడీ శ్రీవిష్ణుతో అల్లూరి సినిమా చేసింది కయదు లోహర్. ఆ టైంలో అమ్మడిని అసలు ఎవరు పట్టించుకోలేదు. కానీ ప్రదీప్ రంగనాథ్ డ్రాగన్ సినిమా రిలీజైన దగ్గర నుంచి కయదు కనిపిస్తే చాలు హడావిడి చేస్తున్నారు. కయదుకి వచ్చిన ఈ క్రేజ్ ఆమెకు వరుస అవకాశాలు వచ్చేలా చేస్తున్నాయి. డ్రాగన్ సినిమాలో కయదు గ్లామర్ షో కుర్రాళ్లని ఎట్రాక్ట్ చేసింది. కయదు తెలుగులో కూడా మంచి క్రేజ్ సంపాదించింది. ప్రస్తుతం అమ్మడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తో ఫంకీ సినిమాలో నటిస్తుంది. రవితేజ అనార్కలిలో కూడా ఉందని టాక్. ఐతే ఎలాగు సినిమా ఆఫర్లతో సూపర్ జోష్ లో ఉన్న కయదు అది చాలదు అన్నట్టుగా తన సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా అదరగొట్టేస్తుంది. అమ్మడి ఫోటో షూట్స్ ఇలా షేర్ చేస్తే అలా వైరల్ అవుతున్నాయి. లేటెస్ట్ గా కయదు లోహర్ చంకీల డ్రెస్ లో తళతళ మెరుస్తుంది. ఈ ఫోటో షూట్స్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అగ్గి రాజేస్తున్న అందం.. గుండెల్ని గుచ్చేసే చూపులతో కయదు హృదయాలను మెలిపెట్టేస్తుందని చెప్పొచ్చు. డ్రాగన్ ఒక్క హిట్ తోనే అమ్మడు ఈ రేంజ్ పాపులారిటీ సంపాధించగా ఇక నెక్స్ట్ అమ్మడి ఖాతాలో మరో హిట్ పడితే మాత్రం ఇక తిరుగు లేని క్రేజ్ తెచ్చుకునేలా ఉంది. తెలుగులో మాత్రం కయదుకి మంచి బజ్ ఏర్పడింది. విశ్వక్ సేన్ తో ఫంకీ సినిమాలో ఆమె స్పెషల్ ఎట్రాక్షన్ అవుతుందని చెప్పొచ్చు. అనుదీప్ డైరెక్షన్ లో వస్తున్న ఫంకీతో కయదు టాలీవుడ్ కి మరోసారి రీ ఎంట్రీ ఇస్తుంది. తనకు వచ్చిన ఈ క్రేజ్ ని ఎంజాయ్ చేస్తున్న కయదు రెగ్యులర్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎంటర్టైన్ చేస్తుంది. కయదు గ్లామర్ షోకి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. చూస్తుంటే అమ్మడు సౌత్ లో టాప్ రేంజ్ కి వెళ్లేలా ఉందని చెప్పొచ్చు.

# బ్రదర్ ఆఫ్ దేవరకొండని టచ్ చేసిన సాంగ్..!



విజయ్ దేవరకొండ బ్రదర్ ఆనంద్ దేవరకొండ తన ఇన్ స్టాగ్రామ్ లో తన అన్న విజయ్ దేవరకొండతో ఉన్న ఫోటోని షేర్ చేశాడు.విజయ్ దేవరకొండ బ్రదర్ ఆనంద్ దేవరకొండ తన ఇన్ స్టాగ్రామ్ లో తన అన్న విజయ్ దేవరకొండతో ఉన్న ఫోటోని షేర్ చేశాడు. దానితో పాటు లేటెస్ట్ గా కింగ్ డమ్ నుంచి రిలీజైన సాంగ్ ని దానితో యాడ్ చేశాడు. కింగ్ డమ్ సినిమా నుంచి అన్న అటేనే ఉన్నానంటూ సాంగ్ రిలీజైంది. అనిరుద్ రవిచందర్ అద్భుతమైన కంపోజింగ్ తో ఈ సాంగ్ వచ్చింది. సినిమాలో విజయ్ దేవరకొండ, సత్యదేవ్ ల మధ్య ఈ సాంగ్ ఉంటుంది. ఐతే ఈ సాంగ్ రిలీజైనప్పటి నుంచి ఆల్రెడీ సోషల్ మీడియాలో బ్రదర్స్ అంతా కలిసి సాంగ్ ని ట్రెండ్ చేస్తున్నారు. ఐతే బ్రదర్ ఆఫ్ దేవరకొండ ఆనంద్ దేవరకొండకు కూడా ఈ సాంగ్ బాగా నచ్చేసిందట. అందుకే తన బ్రదర్ తో ఉన్న చైల్డ్ మెమొరీస్ అన్నిటినీ ఒకచోట చేర్చి ఈ సాంగ్ ప్లే చేసి సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఆనంద్ షేర్ చేసిన ఈ ఫోటోస్ అన్నీ కూడా ఇప్పుడు వైరల్ అయ్యాయి. కింగ్ డమ్ సినిమాను గౌతం తిన్ననూరి డైరెక్ట్ చేశాడు. సినిమాలో భాగ్యశ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తుంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నాగ వంశీ ఈ మూవీ నిర్మిస్తున్నారు. ఈ నెల 31న ఈ సినిమా రిలీజ్ అవుతుంది. ఆనంద్ దేవరకొండ కూడా తన సినిమాలతో బిజీ బిజీగా ఉన్నాడు. బేబీ లాంటి సూపర్ హిట్ తర్వాత కెరీర్ మీద స్పెషల్ ఫోకస్ చేశాడు ఆనంద్ దేవరకొండ. విజయ్ దేవరకొండలా తను కూడా కెరీర్ పరంగా ఆడియన్స్ లో ఒక ఇంపాక్ట్ క్రియేట్ చేయాలని చూస్తున్నాడు ఆనంద్. ప్రస్తుతం అతను వైష్ణవి చైతన్యతో కలిసి ఒక సినిమా చేస్తున్నాడు. విజయ్, ఆనంద్ ల బాండింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అన్న మీద ప్రేమతో తమ్ముడు.. తమ్ముడంటే ప్రాణంగా అన్న ఇద్దరు తమ ప్రతి వేడుకని ఫ్యాన్స్ తో పంచుకుంటారు. ప్రత్యేకంగా కింగ్ డం లోని ఈ సాంగ్ తో అన్న విజయ్ తో తన జ్ఞాపకాలను షేర్ చేసుకుని దేవరకొండ ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేశాడు ఆనంద్. ఇక కింగ్ డం సినిమా విషయానికి వస్తే సినిమాతో విజయ్ మాస్ హిట్ కొట్టేలా ఉన్నాడు. ఇప్పటివరకు రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ అంతా కూడా సినిమాపై బజ్ పెంచింది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559